# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 18, మార్చి 2026 | 16 పేజీలు




## రూ. 2 కోట్లు ఖర్చు..
# రూ. 2 లక్షల కోసం నిరీక్షణ

దోబీ ఘాట్ ప్రారంభోత్సవానికి ఎందుకు ఈ నిర్లక్ష్యం

వర్ధన్నపేటలో నిరుపయోగంగా మారిన ఆధునిక దోబీఘాట్



2లో





# సిరి(శ్రీ)కాంతు కుతంత్రం..!

**ఫేక్ ఇన్సూరెన్స్‌కి.. సూత్రధారి.. పాత్రధారి.. నకిలీ పత్రాల తయారీలో కేడి నెంబర్ వన్**

*ఇన్సూరెన్స్ ఏజెంట్ నుంచి మీడియా వరకు బలమైన నెట్వర్క్..?*

*అక్రమాలకు అండగా హనుమకొండలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి అడ్డా...*

*కమిషన్ల ఆశతో యువతతో నెట్వర్క్.. బాధిత కుటుంబాలకు కుచ్చుటోపి*

2లో

మల్లంపల్లి, ప్రభాత వార్త : ప్రభాతవార్త దినపత్రికలో సోమవారం పతాక శీర్షికన వచ్చిన “శవాలపై దందా“ కథనానికి మల్లంపల్లి మండలంలోని ఫేక్ ఇన్సూరెన్స్ దందాలతో గతంలో కటకటాల పాలైన ముఠా ఒక్కసారిగా ఉలిక్కి పడింది.గత కొంతకాలంగా చాప కింద నీళ్లలాగా గుట్టు చప్పుడు కాకుండా విస్తరిస్తున్న ముఠాకి వార్తా కథనానికి ముచ్చమటలు పట్టాయని సమాచారం. మల్లంపల్లి కేంద్రంగా నడుస్తున్న ఫేక్ ఇన్సూరెన్స్ ముఠా కోట్ల రూపాయల బీమా మోసాలకు పాల్పడుతున్నట్లు సంచలన ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి.2023లో వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల పరిసర ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో ఈ ముఠాకు చెందిన కొందరు సభ్యులు పట్టుబడ్డారు.



## బల్దియా నిర్లక్ష్యం..
# నాకు జీవనాధారం

చెత్తతో నిండి పోయినా పెద్ద మోరీ

బతుకుదెరువు కోసం మురుగు నీటిలో వృద్ధురాలు

2లో

వరంగల్ బల్దియా నిర్లక్ష్యం వలన ఓ వృద్ధురాలుకు జీవనాధారం అయ్యింది. తనకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో అని ఆలోచించకుండా కడుపు కోసం నడుం బిగించింది. ఆ వృద్ధురాలు చేస్తున్న పని ని చూసి ప్రతి ఒక్కరు దిగ్భ్రాంతి కి లోనయ్యారు. కాశిబుగ్గ లోని వివేకానంద కాలనీ వద్ద ఉన్న పెద్ద మోరీ లో ఓ వృద్ధురాలు బుక్కెడు బువ్వ కోసం చేస్తున్న వింత సంఘటన వెలుగు చూసింది. నిట్ట మధ్యాహ్నం మండుటెండలో మోరీ లోకి దిగి ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాటు పలు వస్తువులను సేకరించసాగింది. కాళ్ళకు చెప్పులు లేవు. చేతులకు గ్లౌజులు లేవు. కాని ఆ వృద్ధురాలు అవేవీ ఆలోచించకుండా మోరీలోకి దిగి తనకు అవసరమైన వస్తువులు సేకరిం చడంలో నిమగ్నమైంది.

వరంగల్ సిటి, ప్రభాతవార్త





# ఓంకార్ జీవితం చిరస్మరణీయం

చట్టసభలలో ఓంకార్ పాత్ర అంశంపై సభలో వక్తలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క

ఉద్యమాల్లో, ఎమ్మెల్యేగా ఓంకార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్న మంత్రి సీతక్క

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : రాజకీయాలకు చట్టసభలకు వన్నెతెచ్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు ఎంసిపిఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు ఓంకార్ జీవితం చిరస్మరణీయమని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఓంకార్ శత జయంతి ఉత్సవాలు భాగంగా చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓంకార్ ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి, ప్రజా ఉద్యమాల్లో ఆరితేరిన వ్యక్తి, అండర్ గ్రౌండ్ లో, ఓవర్ గ్రౌండ్లో పనిచేసిన ఆయన అనుభవాలు అపారం, ఓంకార్ లాగే నేను తుపాకీ పట్టాను, ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి

2లో

# సిరి(శ్రీ)కాంతు కుతంత్రం..!

మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ ప్రధాన నిందితుడు మాత్రం తన సోదరుడితో కలిసి మరింత విస్తృతంగా ఈ దందాను కొనసాగిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి జీవిత బీమా పాలసీల పేరుతో సాధారణ ప్రజలను,ఇన్సూరెన్స్ కంపెనీలను ఒకేసారి మోసం చేస్తూ భారీ దందా నడిపిస్తున్న ఈ ముఠాకు సిరి(శ్రీ)కాంతు అసలు కథానాయకుడని స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

### నకిలీ పత్రాల తయారీలో కేడి నెంబర్ వన్

డిగ్రీ కూడా పూర్తికాని ఈ వ్యక్తి కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ మోసాలకు మాస్టర్ మైండ్‌గా మారాడని స్థానికులు చెబుతున్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని బీమా పాలసీలు చేయించడం – తరువాత క్లెయిమ్‌ల ద్వారా భారీ మొత్తాలు పొందడం ఈ ముఠా ప్రధాన వ్యూహంగా మారినట్లు తెలుస్తోంది.పద్ధతిగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నకిలీ పత్రాల సహాయంతో బీమా మోసాలను అమలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో మోసం చేసే ప్రధాన పద్ధతులు కొన్ని తెరపైకి వస్తున్నాయి. పాలసీల కోసం వయస్సు తగ్గించి చూపే నకిలీ ఆధార్ కార్డులు తయారీ,ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించడం,మరణం జరిగిన తర్వాత కూడా మరణ ధ్రువీకరణ పత్రాలలో ఇన్సూరెన్స్ క్లెయిమ్ కి అనుకూలంగా తేదీలు మార్పు చేసి క్లెయిమ్‌లు పొందడం,ఈ విధంగా నకిలీ పత్రాల తయారీతో కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ సొమ్ములు కాజేస్తున్నట్లు మల్లంపల్లి మండల వ్యాప్తంగా ప్రజలలో తీవ్ర చర్చ జరుగుతోంది. క్లెయిమ్‌లపై విచారణ జరిపే అధికారులను ప్రభావితం చేస్తూ బీమా మొత్తంలో కొంత శాతం లంచాలుగా ఇచ్చి అనుకూల నివేదికలు తెచ్చుకుంటున్నారనే టాక్ కూడా ఉంది.

### ఇన్సూరెన్స్ ఏజెంట్ నుంచి మీడియా వరకు బలమైన నెట్వర్క్..?

ఈ ముఠా కార్యకలాపాలను సాఫీగా కొనసాగించేందుకు వివిధ రంగాల్లో చొరబడిన నెట్వర్క్ ఏర్పాటు చేసుకున్నట్లు స్థానికంగా బహిరంగ ఆరోపణలే వినిపిస్తున్నాయి. వారిలో కొందరు ఇన్సూరెన్స్ ఏజెంట్లుగా,మరికొందరు ఎంక్వయిరీ అధికారులుగా, ఇంకొందరు రిపోర్టర్లుగా,మరికొందరు ప్రజాప్రతినిధులుగా మనిషికి ఒక వేషం వేసి తమ నెట్వర్క్ పెంచుకున్నారని సమాచారం. ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన డబ్బును బాధిత కుటుంబాలకు ఇవ్వకుండా మధ్యలోనే కాజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులు, ఒత్తిడులు చేసి విషయం బయటకు రాకుండా అడ్డుకుంటున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

### హనుమకొండలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి అడ్డా...
### కమిషన్ల ఆశతో యువతను వలలోకి..

ఈ దందా నిర్వహణ కోసం హనుమకొండలో ప్రైవేట్ ఆసుపత్రి ఏర్పాటు చేసి అక్కడి వైద్యుల సహకారంతో నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నట్లు ప్రచారం ఉంది. అలాగే నకిలీ ఆధార్ కార్డుల తయారీకి ప్రత్యేక కేంద్రం కూడా నడుస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామాల స్థాయిలో ఈ ముఠా కార్యకలాపాలను విస్తరించేందుకు యువతను వినియోగిస్తున్నట్లు సమాచారం. వారికి ద్విచక్ర వాహనాలు ఇచ్చి గ్రామాల్లో తిరుగుతూ తీవ్ర అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను గుర్తించి సమాచారం అందించమని సూచిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ సమాచారానికి ప్రతిఫలంగా 20వేల నుండి రెండు లక్షల వరకు పారితోషికం ముట్ట చెబుతూ ప్రతినెల ఖర్చుల పేరుతో కొంత నగదు ఇస్తున్నారని ప్రచారంలో ఉంది. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని బీమా మోసాలకి పథక రచన అమలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### బాధిత కుటుంబాలకు కుచ్చుటోపి.

మల్లంపల్లి కేంద్రంగా సాగుతున్న ఈ ఫేక్ ఇన్సూరెన్స్ దందాపై నిఘా వర్గాలు మరింత లోతుగా సమాచార సేకరణకు దృష్టి సారిస్తే మరెన్నో అక్రమాలు తెరపైకి వస్తాయని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.సమగ్ర విచారణ జరపాలని ఈ ముఠా కారణంగా ఇన్సూరెన్స్ కంపెనీలు మాత్రమే కాకుండా బాధిత కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని వినబడుతుంది. గతంలో ఈ అక్రమ వ్యవహారంలో చక్రం తిప్పి కేసుల్లో ఉన్న వ్యక్తులను కఠినంగా విచారిస్తే మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని నిఘా వర్గాలు, సంబంధిత అధికారులు సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయి దర్యాప్తు జరిగితే మరో పెద్ద స్కాం జిల్లాను కుదపనుంది.

రాజకీయాలకు, చట్ట సభలకు వన్నెతెచ్చిన

# ఓంకార్ జీవితం చిరస్మరణీయం

**ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవంలో భాగంగా చట్టసభలలో ఓంకార్ పాత్ర అంశంపై సభలో వక్తలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క**

**ఉద్యమాల్లో, ఎమ్మెల్యేగా ఓంకార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్న మంత్రి సీతక్క**

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** రాజకీయాలకు చట్టసభలకు వన్నెతెచ్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు ఎంసిపిఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు ఓంకార్ జీవితం చిరస్మరణీయమని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఓంకార్ శత జయంతి ఉత్సవాలు భాగంగా చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓంకార్ ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి, ప్రజా ఉద్యమాల్లో ఆరితేరిన వ్యక్తి, అండర్ గ్రౌండ్ లో, ఓవర్ గ్రౌండ్లో పనిచేసిన ఆయన అనుభవాలు అపారం, ఓంకార్ లాగే నేను తుపాకీ పట్టాను, ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యాను. ఉద్యమాలు, క్రమశిక్షణ విలువలు ఆయన నుంచి నేర్చుకున్నాను, నిరంతరం ప్రజల కోసం పరితపించిన ఓంకార్ లేని లోటు నర్సంపేటకే కాదు యావత్ తెలంగాణకు తీరని లోటు ఆరు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఏ శక్తులకు లొంగకుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడు, నిత్యం ప్రజల కోసం జీవించిన ఆదర్శప్రాయుడు, ప్రజా సమస్యలపై చట్టసభలలో ప్రజా గళం వినిపించిన నిస్వార్ధ ప్రజా సేవకుడు, అలాంటి ప్రజా నాయకుడి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉంది. సురవరం ప్రతాపరెడ్డి, గద్దర్, అందెశ్రీ వంటి వారి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియచెప్పుతున్నాం. అదే రీతిలో ఓంకారం రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ట్యాంకుబండు మీద ఓంకార్ విగ్రహం ఏర్పాటు చేయాలి అన్న ఆయన అభిమానుల ఆకాంక్షను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను. ట్యాంక్ బండ్ మీద ఓంకార్ విగ్రహం ఉండేలా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తాను అని అన్నారు. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడి చేస్తున్నాయి, ఇరాన్ మీద దాడిని కూడా ఖండించలేని పరిస్థితుల్లో మన దేశ ప్రభుత్వం ఉంది, ఒక దేశ అధినేతను చంపే హక్కు అమెరికాకి ఎవరు ఇచ్చారు, ఇప్పుడు మనం మాట్లాడకపోతే మన కోసం ఎవరూ మాట్లాడరు అని అన్నారు. అనంతరం ఎంసిపిఐ(యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం చట్టసభలలో ప్రజా సమస్యల మీద ప్రశ్నించేవారు కాకుండా రాజకీయాలను వ్యాపార దృష్టితో చూసే వారి సంఖ్య పెరిగిపోతుందని అన్నారు. ఆనాడు ఓంకార్ ప్రజా సమస్యలపై ప్రశ్నించారు, కాబట్టే అసెంబ్లీ టైగర్ గా ప్రజలు అభివర్ణించుకున్నారు. ఈనాడు చట్టసభలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు ప్రజల పక్షాన ఉండి ప్రజల నాయకులు అనిపించుకోవాలని కోరినారు. తదనంతరం సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మాట్లాడుతూ.. ప్రస్తుత వ్యవస్థలో ఓంకార్ చట్టసభలో ఉండి ఉన్న ఈనాటి రాజకీయాలు ఆయన చేత ప్రజా సమస్యలను వివరింప చేసేవారు కాదని అంతటి రాజకీయ విలువలు లేని చట్టసభలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి అసమానతల రాజకీయాలపై,ఆర్థిక అంశాలపై, రాజకీయాలకు వన్నెతెచ్చిన ఆనాటి ఓంకార్ స్ఫూర్తితో పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. నేడు భారత ప్రభుత్వం అమెరికా సామ్రాజవాదులతో చేతులు కలిపి యుద్ధాన్ని ప్రోత్సహించడంతో భారత ప్రజలపైనే అనేకమైన ధరలబారాలు మోసపడుతున్నాయని దీనికి తగిన మూల్యం చెల్లించాలంటే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలు బలపడి పోరాడాలని ఆనాటి ఓంకార్ వామపక్ష ఐక్యత కోసం చేసిన కృషి తో పని చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ శాసనసభ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఎన్నికలలో ప్రజలకి ఇస్తున్న వాగ్దానాలు నెరవేర్చలేని పార్టీలు చట్టసభలలో పోగవుతున్నాయని అసలు ప్రజలంటే పట్టించుకుని స్థాయిని దిగజార్చి మాట్లాడుతున్నారని ఆరోపించారు. చట్టసభలలో ఆనాటి ఓంకార్ తన ప్రసంగం వింటే ప్రతిపక్ష అధికారపక్ష వారు ఓంకార్ కి కాదు ముఖ్యంగా ప్రజలకు సమాధానం చెప్పవలసిన పరిస్థితి ఉండేదని నాడు ఓంకార్ చట్టసభలను వేదిక చేసుకుని ప్రజా సమస్యల మీద పోరాటాలు చేశారని చట్ట సభలకు వన్నెతెచ్చారని, అలాంటి పోరాటాలు ఈనాడు చట్టసభలలో మా వైపు నుంచి చేయడానికి ఓంకార్ స్ఫూర్తి ఉందని తెలియపరుస్తున్నాం అని కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో నక్సలిజాన్ని అంతమొందించాలని ప్రకటించిన యావత్ ప్రజా సమస్యల మీద అది చేస్తున్న తప్పుడు విధానాల మీద ప్రశ్నిస్తున్న వారిని నిర్మూలించాలని ఎత్తుగడ వేస్తుందని అన్నారు. ప్రభుత్వాల తప్పుడు విధానాలను ప్రజలు ఎండగట్టాలంటే ప్రస్తుత వామపక్ష పార్టీలు ఏకం కావలసిన అవసరం ఉందని అది ఓంకార్ ఆశించారని గుర్తు చేశారు. వారి ఆశయ సాధనాలకు మా వంతుగా చట్ట సభలను వేదికగా చేసుకొని పోరాడుతామని అన్నారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఇంకా మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ సత్యం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెవి చలపతిరావు, సిపిఐ (ఎంఎల్)కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్, జస్టిస్ చంద్రకుమార్, ఎస్ యుసిఐ(సి) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురారి, ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్. చంద్రశేఖర్, వల్లెపు ఉపేందర్రెడ్డి, మోర్తల చంద్రరావు, మరియు చెరుకు సుధాకర్ ప్రసంగించారు, ఎంసీపీఐ(యు) కేంద్ర రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఓంకార్ గారి కుటుంబ సభ్యులు, వివిధ జిల్లాల నుంచి హాజరైన పార్టీ కార్యకర్తలు, ప్రజలు, ఓంకార్ గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# బల్దియా నిర్లక్ష్యం.. నాకు జీవనాధారం

**చెత్తతో నిండి పోయినా పెద్ద మోరీ**

**బతుకుదెరువు కోసం మురుగు నీటిలో వృద్ధురాలు**

**వరంగల్ సిటి మార్చి17 ప్రభాతవార్త :** వరంగల్ బల్దియా నిర్లక్ష్యం వలన ఓ వృద్ధురాలుకు జీవనాధారం అయ్యింది. తనకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో అని ఆలోచించకుండా కడుపు కోసం నడుం బిగించింది. ఆ వృద్ధురాలు చేస్తున్న పని ని చూసి ప్రతి ఒక్కరు దిగ్భ్రాంతి కి లోనయ్యారు. కాశిబుగ్గ లోని వివేకానంద కాలనీ వద్ద ఉన్న పెద్ద మోరీ లో ఓ వృద్ధురాలు బుక్కెడు బువ్వ కోసం చేస్తున్న వింత సంఘటన వెలుగు చూసింది. నిట్ట మధ్యాహ్నం మండుటెండలో మోరీ లోకి దిగి ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాటు పలు వస్తువులను సేకరించసాగింది.కాళ్ళకు చెప్పులు లేవు. చేతులకు గ్లౌజులు లేవు. కాని ఆ వృద్ధురాలు అవేవీ ఆలోచించకుండా మోరీలోకి దిగి తనకు అవసరమైన వస్తువులు సేకరించడంలో నిమగ్నమైంది.తన ఆకలి బాధల ముందు డ్రైనేజీ ల నుండి వ్యాపించే వ్యాధులు చాలా చిన్నవిగా కనిపించి ఉండవచ్చు అని పలువురు విచారం వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం ఆమె ఆరాటం,చెత్త సేకరణ కోసం మోరీ లో చేస్తున్న ఆమె పోరాటం చూసి ప్రతి ఒక్కరు దిగ్భ్రాంతి కి లోనయ్యారు. దానితో నగర ప్రజలు బల్దియా తీరు పై మండి పడుతున్నారు. రోడ్ల పై చెత్త సేకరించే వారిని చూసాం. కాని ఇలాంటి సంఘటన ఇప్పటి వరకు వెలుగు చూడలేదని అన్నారు. ఇలా మోరీ లో చెత్త సేకరించాడానికి ప్రధాన కారణం బల్దియా నిర్లక్ష్యమే అంటున్నారు. ఆ ఏరియాలో మోరీ ఇరుకుగా ఉండడం వలన చెత్త జామ్ అవుతుందన్నారు. ఆ మోరీలో నిలిచిన చెత్త ను ఆసరా చేసుకుని, చెత్తను వేరు చేస్తూ అవసరమైన వస్తువులు తీసుకుని అమ్ముకుంటుంది. రోజువారి పోషణ కోసం ఆ వృద్ధురాలు చేస్తున్న పనితో కడుపు నిండే విషయం పక్కన పెడుతే, వ్యాధులు వ్యాప్తించే ప్రమాదం ఎక్కువగా ఉందంటున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ వృద్ధురాలు కు వ్యాధులు సంక్రమించిన, జరుగరాని సంఘటనలు జరుగిన బాధ్యులు బల్దియా కాదా..? అని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## రూ. 2 కోట్లు ఖర్చు..

# రూ. 2 లక్షల కోసం నిరీక్షణ

**దోబీ ఘాట్ ప్రారంభోత్సవానికి ఎందుకు ఈ నిర్లక్ష్యం**

**వర్ధన్నపేటలో నిరుపయోగంగా మారిన ఆధునిక దోబీఘాట్**

**వర్ధన్నపేట/మార్చి 17 ప్రభాత వార్త :** ప్రభుత్వ నిధులు అంటే ప్రజల సొమ్ము. కానీ వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరుగుతున్న తీరు చూస్తుంటే ఆ సొమ్ము అడవి కాచిన వెన్నెలగా మారుతోంది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ. 2 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన అత్యాధునిక దోబీఘాట్ నేడు అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. నిర్మాణం పూర్తై రెండేళ్లు గడుస్తున్నా, ప్రభుత్వం మారినా ఈ భవనం నేటికీ తాళం వేసి ఉండడంతో మందు బాబులకు అడ్డాగా మారింది. కేవలం రెండు లక్షల రూపాయల కరెంట్ డిపాజిట్ (దీడీ) చెల్లించి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తే, ఈ ఘాట్ రజకులకు అందుబాటులోకి వచ్చేది. కానీ అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. లోపల ఏర్పాటు చేసిన ఖరీదైన వాషింగ్ మెషీన్లు, డ్రైయర్లు వాడకపోవడంతో తుప్పు పట్టిపోతున్నాయి. భవనం చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి పాడుబడిన బంగళాలా దర్శనమిస్తోంది.

### అధికారుల అలసత్వం రజకుల ఆవేదన

మున్సిపాలిటీలోని రజక కుటుంబాలు ఆధునిక సదుపాయాలు లేక నేటికీ చెరువుల వద్ద, రోడ్ల పక్కన పడరాని పాట్లు పడుతున్నారు. కోట్లు పెట్టి కట్టిన భవనం కళ్ళముందే ఉన్నా, అది ఉపయోగించుకోలేక పోవడం తమ దురదృష్టమని వారు వాపోతున్నారు. మా కులస్తుల కష్టాలు తీరుతాయని ఆశపడ్డాం. కానీ అధికారులు మాత్రం రూ. 2 లక్షలు కట్టడానికి నిధులు లేవన్నట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. ప్రజా ప్రతినిధులు మారుతున్నా మా తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ రజక కులస్తులు.

### ఎమ్మెల్యే దృష్టిలో ఉన్నా తప్పని జాప్యం

స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దృష్టికి ఈ విషయం వెళ్లినప్పటికీ, క్షేత్రస్థాయిలో కదలిక రాకపోవడం గమనార్హం. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

- విధులు బాధ్యతలను విస్మరించకూడదు

- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రెవిన్యూకి సంబందించిన ఏ అంశాలు పెండింగ్ లో పెట్టకూడదని, నిర్దేశిత కాలంలో పూర్తిచేయాలనీ, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పనులు పూర్తయితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తహసీల్దార్‌లను ఆదేశించారు. మంగళవారం భూ భారతి, ఇసుక తరలింపు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సెన్సస్ తదితర అంశాలమీద కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతికి సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అనంతరం తహసీల్దార్‌ల వారీగా లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఈసందర్భంగా ఇసుక తరలింపు గురించి మాట్లాడుతూ అక్రమ ఇసుక, మొరం, గ్రావెల్ అక్రమ రవాణా కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను, అలాగే జనాభా



లెక్కల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, మొత్తం అన్నీఅంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్‌లు తమ అధికారాలను, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టంచేశారు.




## ఆరుగ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని వినతి



నర్మెట, మార్చి 17 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. నర్మెట మండలకేంద్రంలో మంగళవారం తహసీల్దార్ కేవీ రామానుజాచారికి ఆరుగ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైనందున బీజేపీపార్టీ పోరుబాటకు సిద్ధమైందన్నారు. ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కి తర్వాత విస్మరించారన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా యువతకు ఉపాధి కల్పిస్తామని, ఉద్యోగ అవకాశాలుకల్పిస్తామని చెప్పి విఫలమైందన్నారు. నిరుద్యోగభృతి, మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మికి తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రజలు అడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలపక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలఉపాధ్యక్షుడు రాజబోయిన జహాంగీర్, ఆగాపేట ఉపసర్పంచ్ సొక్కం అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు ధరావత్ వినోద్, బైరగోని ఆంజనేయులు, పాతూరి నారాయణరెడ్డి, ధరావత్ కిషోర్, ఆనందాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ పోరుబాట



బచ్చన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త :

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుహామీలను అమలుచేయడం విఫలమైనందున బీజేపీఆధ్వర్యంలో చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి పోరుబాట పట్టిందని, దీనిలో భాగంగా బీజేపీరాష్ట్ర శాఖ పిలుపుమేరకు బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు బంగారు మహేష్ మండల తహశీల్దార్ కి పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఆరుగ్యారంటీలకు వంద రోజులలో చట్టబద్ధత కల్పించి అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ రెండు సంవత్సరాలు గడిచిన అందులో ఏ ఒక్క హామీని నెరవేర్చుకోకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పించి అమలు చేయాలన్నారు. మోసపూరిత వాగ్దానాలు అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీఇచ్చి విస్మరించిన కాంగ్రెస్ప్రభుత్వం వెంటనే అర్హులైన యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదలచేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తమ్మడపల్లి సర్పంచ్ బేజాడి సిద్ధులు, మన్‌సాన్‌పల్లి సర్పంచ్ గీస సందీప్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గద్దరాజు, యువ మోర్చా మండల ప్రధానకార్యదర్శి కక్కెర్ల గణేష్, మండల నాయకులు అభిషేక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గ్రామం



కొడకండ్ల, మార్చి 17 ప్రభాతవార్త :

కొడకండ్లకు చెందిన సమ్మెట మహేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఒక్కసారికి ఆర్థికంగా ఇబ్బందులకు గురైన ఆ బాధిత కుటుంబ సభ్యులకు గ్రామంలోని అన్ని సామాజిక సేవసంస్థలు, గ్రామపెద్దలే అండగా నిలిచారు రూ.1.70 లక్షలు వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు మంగళవారం అందించారు. నగదును మహేష్ భార్య సంధ్యకు అందిస్తూ వారి కుమారుని పేర పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దీనికి సహకరించిన ఫ్రెండ్లీ కేర్ సొసైటీ 46వేల ఆరు వందలు, బీఎఫ్‌ఎస్ సొసైటీ 14వేలవంద, డ్రైవర్స్ యూనియన్ రాపోలు సతీష్ ఆధ్వర్యంలో 10వేలు, అయ్యప్ప సేవాసమితి 45వేలు, లయన్స్ క్లబ్ 12వేలు, దూదిగాని సంపత్ ఆధ్వర్యంలో 12వేలు, గ్రామస్తులు వ్యక్తిగతంగా కొంత వేసుకుని 30వేల ఏడు వందలు మొత్తం లక్షా డెబ్బైవేల రూపాయలు అందించి తమ ఉదారతను, ఐకమత్యాన్ని చాటారు. ఆ కుటుంబ సభ్యులు ఇంతటి దాతృత్వం చూపిన గ్రామ పెద్దలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పేరం రాము, అందె యాకయ్య, ఉపసర్పంచ్ ఎండీ షన్ను, బొద్దుగూడెం సర్పంచ్ బాబు, నవీన్, ఆసిఫ్, ప్రసన్న పాల్, రమేష్, శ్రీపాద ఆంజనేయులు, రాపోలు సతీష్, దూదిగాని సంపత్, దోర్నం ప్రభాకర్, అందే వెంకన్న, చిలివేరు యాకన్న, సంధ్య కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత..

బచ్చన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త :



అక్రమంగా తరలిస్తున్న పీడీయస్ బియ్యాన్ని పట్టుకుని ఇద్దరిని రిమాండ్ చేసినట్లు సిఐ అబ్బయ్య తెలిపారు. సిద్ధిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ గోపి, గుగులోత్ రాందాస్ డీసీఎం, టాటా ఏస్ గూడ్స్ వాహనంలో 25టన్నుల 70కిలోల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వాహనాలను సీజ్‌చేసి ఇరువురిపై కేసునమోదుచేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా పీడీయస్ బియ్యాన్ని రవాణాచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## తహసిల్దార్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, బంజార నాయకులు



రఘునాథపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ రాజేష్ రెడ్డి ని మండల ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్-జాక్ జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్‌నాయక్, బంజారా సర్పంచ్‌లు గూగుల్ మోతిలాల్ నాయక్, భూక్య శ్రీను నాయక్, కేతావత్ ఈర్య నాయక్, మండల సీనియర్ నాయకులు ఈర్యనాయక్, మాలోతు రాందాస్, జి.ప్రకాష్, తులచ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామపంచాయతీలు తండాల నుండి వచ్చే ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని కోరారు. ముఖ్యంగా మరుమూల ప్రాంతాల నుండి వచ్చే బంజారా సోదరులకు కార్యాలయ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండల అభివృద్ధికోసం తమవంతు సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

## అబాకస్ కాంపిటీషన్‌లో తుమ్మబాల విద్యార్థుల ప్రతిభ



బచ్చన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్ తుమ్మబాల హై స్కూల్ విద్యార్థులు వరంగల్‌లో జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్లో ప్రతిభ చాటారు. ఈ కాంపిటీషన్లో పి. చేతన్ గౌడ్ 3వ తరగతి ప్రథమస్థానం, ఒ.మధుస్మిత 4వ తరగతి ద్వితీయస్థానం, ఈ.సహస్ర, జి.జయశ్రీ 5వ తరగతి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వై.బాలరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్



తరిగొప్పుల, మార్చి 17 ప్రభాతవార్త :

తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదులోనీ ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన సమ్మెకు బయలుదేరుతున్న తరిగొప్పుల మండలానికి చెందిన గ్రామపంచాయతీ యూనియన్ సిబ్బందిని మంగళవారం మండలకేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా, మండల నాయకులు మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలోఉన్న అన్ని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ తమహక్కుల కోసం పోరాడుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం సరి కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనంకొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రతినెల ప్రభుత్వం వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామ పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ కార్డు, పిఎఫ్‌లు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయుడు నారోజు రాంచంద్రం, రాం నారాయణ, సాంబారి కృష్ణ, అక్తర్, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీల దొంగ అరెస్టు

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

ఇటీవల వరంగల్ రోడ్‌లో నీలిపి ఉన్న హైర్డ్ ఆర్టీసీ బస్‌లలో బ్యాటరీలు దొంగతనం చేసిన దొంగను మంగళవారం నర్సంపేట శివారులో వాహనాల తనికిలు చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. నిందుతుడు కత్తెరపల్లి చందు (ఇటుకలపల్లి) ఇతడు 4 బ్యాటరిలు ఆటోలో తరలిస్తుండగా పట్టుకొని విచారించగా ఇటీవల హైర్డ్ ఆర్టీసీ బస్‌లలో దొంగతనం గుర్చి ఒప్పుకున్నారు. బ్యాటరీల విలువ 60000/ అట్టి పట్టుబడిన బ్యాటరీలు, ఆటో స్వాధీన పరచుకొని నిందితుడిని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.




# పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

**జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అసోడా మారస్వామి**

**ధన్వాడలో గాలికుంటు టీకా కార్యక్రమం**

కాటారం, మార్చి 17, ప్రభాతవార్త

కాటారం మండలం ధన్వాడ గ్రామంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 70 గేదెలకు, 25 గోజాతి పశువులకు టీకాలు వేశారు. రైతులు, పశుపోషకులకు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యత వివరించారు. ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ పశువుల త్వరగా



విడవకుండా సహకరించినట్లు తెలిపారు. రైతులకు సమాచారం అందించి, పశువులను త్వరగా విడవకుండా ఉండేలా చూశారు. అందరూ తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ అసోడా కుమారస్వామి కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. టీకాల ప్రక్రియను తెలుసుకుని, అన్ని పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయాలని హెచ్చరించారు. టీకా దస్త్రాలను పరీక్షి ంచారు. టీకాలు వేయకపోతే జరిగే నష్టాలు పాల ఉత్పత్తి 5080!! తగ్గడం లేదా పూర్తిగా ఆగిపోవడం, పశువులు తినలేక బలహీనమవడం, నోరు, నాలుక, పెదాలపై పుండ్లు వల్ల కాళ్లలో పుండ్లు రావడం వల్ల నడవలేక కుంటుతూ ఉండటం, చిన్న దూడలకు ప్రమాదకరం, హృదయ సమస్యలతో చనిపోవడం, వ్యాధి త్వరగా వ్యాప్తి చెంది ఒక పశువు గొలుసు మొత్తానికి అంటుతుందన్నారు. పాలు తగ్గడం, చికిత్స ఖర్చు, బలహీనత వల్ల పెద్ద నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, కిషన్, సుల్తానాబేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ**

**ఎన్ఎంఎన్ఎఫ్ పథకానికి చింతకాని, విలాసాగర్ గ్రామాల ఎంపిక..**

**125 మంది రైతులకు ఉపకరణాల అందజేత**

కాటారం, మార్చి 17, ప్రభాతవార్త



సాయన రహిత సాగును ప్రోత్సహించి, భూసారాన్ని కాపాడటమే లక్ష ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్ ) మండలంలో వేగంగా పుంజుకుంటోంది. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను కాటారం మండలంలోని చింతాకాని మరియు విలాసాగర్ రెవెన్యూ గ్రామాలను ఈ పథకం కింద ప్రత్యేకంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ పథకం అమలులో భాగంగా, ఎంపిక చేసిన గ్రామాల పరిధిలోని 125 మంది రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖిఫార్మర్ కిట్ఖిలను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో రైతులకు సాగుపై అవగాహన కల్పించే క్యాలెండర్, గుర్తింపు కార్డు, ఎండ నుంచి రక్షణకు టోపి, కిట్లను భద్రపరుచుకునే బ్యాగు మరియు ఇతర అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గంగారం సర్పంచ్ బండం శోభారాణి మాట్లాడుతూ.. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారిణి లు అస్మా, దివ్యజ్యోతి , మండల వ్యవసాయ సిబ్బంది, సి.ఆర్.పి లు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

మహాముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మహాముత్తారం మండలం, జీలపల్లి గ్రామంలో ముస్లిం సోదరీమణులకు చీరల పంపిణీ చేశారు. జీలపల్లి సర్పంచ్ కొడిప రాజు, వార్డ్ మెంబర్ ఇనుముల మధుకర్, సీనియర్ నాయకులు ఆయిల్ల మధునయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగినేని విశ్వనాథ్, గావిడి నరేష్, ఎండీ మహమ్మద్ పాషా, పొలం అంజి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నర్సింగపూర్ సర్పంచ్ ఎన్నం సునీత, నరేష్ గ్రామశాఖ అధ్యక్షులు, ఖయ్యూమ్ నాయకులు సంధి సుధాకర్ రెడ్డి పోలారంలో మాజీ సర్పంచ్ వేల్పుల సరిత, తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు మంద సుధాకర్, వార్డు సభ్యులు ఏనుగు మోనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి, సంతోష్ నాయకులు వెంకటయ్య, ఎల్లయ్య, మంద విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**

మహముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త



కాటారం డిఎస్పి సూర్యనారాయణ మంగళవారం ఉదయం అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించిన డిఎస్పి, పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండేలా చూడాలని డిఎస్పి సూర్యనారాయణ స్పష్టంగా ఆదేశించారు. పాత పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, సిబ్బంది అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అడవిముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్, ఎస్ఐ2 మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో పీఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ కాళేశ్వరం విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి

మహాదేవపూర్, మార్చి 17, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం- 2026 సందర్భంగా బాలల వైజ్ఞానిక కథా వేదిక నిర్వహించిన సైన్స్ ఫిక్షన్ కథల పోటీలలో పీఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ కాళేశ్వరం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాడుగుల వరేణ్య సుమహిత ప్రోత్సాహక బహుమతిని సాధించింది. విజేతలకు సర్టిఫికెట్‌తో పాటు వారి కథలను ప్రత్యేక పుస్తకంగా ముద్రించి అందజేస్తామని పోటీల కన్వీనర్ గరిపెల్లి అశోక్ తెలిపారు. విద్యార్థుల్లో విజ్ఞాన ఆసక్తి పెరుగుతుందని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ..విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో సృజనాత్మక రచనలు చేయడం ఎంతో సంతోషకరమని, ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో విజ్ఞాన పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థిని వరేణ్య సుమహితతో పాటు గైడ్ టీచర్‌గా మార్గదర్శకత్వం వహించిన తెలుగు పండిట్ ఆలె జ్యోతిని ఆమె అభినందించారు. ఈ విజయం పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చిందని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు.

## కాళేశ్వరాలయంలో ఐదవ అర్చకునిగా కొడమంచిలి ఫణి కుమార్ శర్మ నియామకం

**కమిషనర్ ఉత్తర్వుల మేరకు బాధ్యతల స్వీకరణ**

**అభియోగాల నేపథ్యంలో కశ్యప్ శర్మపై వేటు**

మహాదేవపూర్, మార్చి 17, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఐదవ అర్చకునిగా కొడమంచిలి ఫణి కుమార్ శర్మ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన తాజా ఉత్తర్వుల మేరకు ఆయనను విధుల్లోకి తీసుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్ ప్రకటనలో తెలిపారు. గతంలో ఐదవ అర్చకునిగా విధులు నిర్వహించిన కశ్యప్ శర్మపై పలు అభియోగాలు రావడంతో, ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆయనను ఆ బాధ్యతల నుండి తప్పించారు. ఆయన స్థానంలో ఫణి కుమార్ శర్మను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆలయ అధికారులు ఆయనను విధుల్లోకి చేర్చుకుని, స్వామివారి సేవలో భాగస్వాములను చేశారు. నిబంధనల ప్రకారం ఆలయ మర్యాదలను పాటిస్తూ భక్తులకు మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

## కాళేశ్వరం రైతు వేదికపై సేంద్రీయ వ్యవసాయ అవగాహన కార్యక్రమం

**రైతు నేస్తం ద్వారా ఎన్ఎంఎన్ఎఫ్ పథకం ప్రారంభం**

మహాదేవపూర్, మార్చి 17, ప్రభాతవార్త

కాళేశ్వరం రైతు వేదికలో మంగళవారం రైతులకు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, నేచురల్ మెథడ్ ఆఫ్ న్యూట్రియెంట్ ఫెర్టిలైజేషన్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ప్రకృతి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడిందన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు రసాయనిక ఎరువులు లేకుండా సహజ పద్ధతుల్లో పంటలు పండించే విధానాలపై అవగాహన కల్పించారు. మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడుతూ...ఈ పథకం రైతుల ఆదాయాన్ని పెంచి, ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఏ.ఇ.ఓ. పాల్గొనగా వారి చేతుల మీదుగా రైతులకు క్యాలెండర్‌లు, టోపీలు, పెన్నులు పంపిణీ చేశారు. రైతులు ఈ కార్యక్రమం ద్వారా సేంద్రీయ వ్యవసాయం గురించి మరింత ఆసక్తి చూపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలి

నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నల్లబెల్లి మండల తాసిల్దార్‌కి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం వినయ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కల్యాణలక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం, వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరే ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కావున ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఒరుగంటి రాజు మాధురి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, సింగిరెడ్డి యాదగిరి, మండల కార్యదర్శి ఓదెల అశోక్, మండల కోశాధికారి మురికి మనోహర్, సీనియర్ నాయకులు వల్లే పర్వాతలు, బోట్ల ప్రతాప్, కొండ్లె రమేష్, ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతి కుమార్, పార్టీ నాయకులు భూమా నరేష్, రాపర్తి అనిల్, జన్ను మధు, బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన టిపిసిసి సభ్యులు



నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరలా ఉమా ఉపేందర్‌ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, బత్తుల సుబ్బారెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, ముప్వ పిచ్చిరెడ్డి, మిన్నకంటి నవీన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం



దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవారనత

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారని బిజెపి పార్టీ ఆధ్వర్యలో స్థానిక తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నేదూరి రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఈ వినతిపత్రంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు, యాదగిరి నవీన్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కొత్తూరి ప్రభాకర్, నరేష్, జీవణ్, శ్రీనివాస్, ముకిడె ప్రభాకర్, నాగరాజు, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ తండాలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని నెక్కొండ తండ గ్రామంలో ఈ జి స్ నిధుల నుండి 5లక్షలు రూపాయలతో సి సి రోడ్డు బానోత్ దాని ఇంటి నుండి బోడ లక్పతి ఇంటి వరకు రోడ్డు శంకుస్థాపన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాజీ పీఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నెక్కొండ తండ సర్పంచ్ సర్పంచ్ బానోత్ రవికుమార్, ఉపసర్పంచ్ బోడ లక్పతి, 3వ వార్డు సభ్యుడు బోడ విజయ్ కుమార్, నెక్కొండ తండ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక లాబాలు

నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త



ఆయిల్ ఫామ్ పంటల సాగుతో రైతులు తక్కువ శ్రమతో అధిక లాభాలు సాధించవచ్చునని ఉద్యానవన శాఖాధికారి త్రివేణి అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదిక నల్లబెల్లి లో ఆత్మ(అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ, ఇతర అనుబంధ శాఖల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట సాగుకై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మంచి సబ్సిడీలను, ప్రోత్సాహకాలను అందిస్తున్నదన్నారు. రైతులు దీనిని సద్వినియోగపరుచుకొని అత్యధిక సంఖ్యలో ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటుకోవాలి. అలాగే ప్రస్తుతం కొన్ని వ్యవసాయ యంత్ర పరికరాలకు సబ్సిడీలు కలవన్నారు. కావాల్సిన రైతులు సంప్రదించాలని అన్నారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సౌమ్య మాట్లాడుతూ రైతులు సమగ్రమైన పోషక యాజమాన్యాలు పాటిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే, నేలలు ఆరోగ్యంగా ఉండి, చౌడు భారకుండా ఉండి, మంచి నాణ్యమైన, అధిక దిగుబడులను ఇచ్చును. సాధ్యమైనంతవరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించిన మేరకే ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో సంస్థ ఫీల్డ్ మేనేజర్, విశాల్, మండల వ్యవసాయ అధికారి రజిత బన్న, నల్లబెల్లి మండల వ్యవసాయ శాఖ ఏఈవోలు, ఆత్మ కమిటీ సభ్యులు పరికి త్యాగరాజు, కాసం నర్మద రైతులు పాల్గొన్నారు.

## ˘కుక్క కాటుతో వృద్దురాలికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లెకు చెందిన ఓ వృద్దురాలు కుక్కకాటుతో కాలుకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మారాటి కొంరమ్మ అనే వృద్దురాలు దుకాణంలో సామాను తీసుకురావాడానికి రోడ్డుపై నడుచుకుంటు వెళుతున్న క్రమంలో కుక్కల గుంపు వచ్చి ఆమెపై దాడి చేయటంతో ఆమె కాలుకు తీవ్రగాయమైంది. వెంటనే స్థానికులు గమనించి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో కుక్కల బెడదతో చిన్నారులు వృద్దులు, భయభ్రాంతులకు గురవుతున్నారని గ్రామంలో కుక్కల బెడద నుండి కాపాడాలని పలువురు అధికారులు పాలకులు కోరుతున్నారు.

## అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త

అర్హులైన పేద కుటుంబాల అందరికి ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు విద్యుత్ ప్రాజెక్టు సీఈ ఏ.సురేందర్ అన్నారు. ప్రధాన మంత్రి జుగ కార్యక్రమంలో భాగంగా మండలంలో శంకరం తండా బాపునగర్ గ్రామ పంచాయతీల పరధిలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. దారిద్ర రేఖకు దిగువగా ఉన్నటువంటి అర్హులైన పేదల ఇండ్లకు అలాగే ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు నూతనంగా విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రజలందరికి మెరుగైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామ్‌చంద్రు, భూక్య లావణ్య, డీఈ తిరుపతి, జె. హర్జీనాయక్, ఏడీఈలు జానికిరామ్‌రెడ్డి, శ్రీధర్, ఇంచార్జి ఏఈ ఏ.సంపత్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి



దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవారనత

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని మెంటరింగ్ రిటైర్డ్ ఇస్రో సైంటిస్టు



డా. రఘువర్మ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు ఏదో ఒకటి నేర్చుకోవాలని తపన ఉండాలన్నారు. నావిగేషన్ సిస్టమ్‌లు, భారత్ నావి సిస్టమ్ వివిధ రకాలైన ఉపగ్రహాల ప్రయోగాలు, వాటి ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఒక సైంటిస్టుగా మారి భారత దేశానికి ఏవిధంగా సేవ చేయవచ్చునని వివరించారు. ఒక రోల్డ్ మాడల్ మారడానికి కష్టపడి ఎలా చదువాలో తెలియజేశారు. డా. కూరపాటి రాధిక ఎంఎస్ ఓబీసీటీ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, శారీరక మానసిక ఆరోగ్యం గురించి వివరించారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం ఇస్రో సైంటిస్టు డా. రవివర్మను, డా. కూరపాటి రాధికను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయులు ఎస్‌కే. అహ్మద్, మహేష్, జుమ్మిలాల్, సుశీల, కరుణ, కిరణ్‌కుమార్, విజయలక్ష్మి, సంధ్యారాణి, రజిని, శ్రీనివాస్, పీడీ ఐలయ్య, సునిత, మధుసూదన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేని ములుగు జిల్లా లక్ష్యం

**బాల్య వివాహం అనాగరిక చర్య.**

**బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవు.**

**బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు.**

**జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జే. ఓంకార్.**





**వెంకటాపురం ప్రభాత వార్త,** పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను నిర్మించడమే ప్రధాన లక్ష్యమని వెంకటాపురం సమగ్ర శిశు అభివృద్ధి సేవల ప్రాజెక్టు అధికారి కె. ముత్తమ్మ తెలిపారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవల కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, పర్యవేక్షకులు, అంగన్వాడీ ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన తొంభై తొమ్మిది రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాధాన్యం, బాల్య వివాహాల నిర్మూలనపై వివరించారు. పోషకాహారం ద్వారా ఆరోగ్య వంతమైన చిన్నారులు పెరిగితేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారు అంకితభావంతో సేవలందించాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన పనిచేసే ఈ కమిటీలు అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు, సేవల నాణ్యతను పర్యవేక్షిస్తాయని చెప్పారు. అలాగే ˇఅమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, వారి కుటుంబాలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విధంగా సమన్వయంతో పనిచేస్తే జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్య మవుతుందని తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు.

జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జే. ఓంకార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు మాత్రమే కాకుండా పిల్లలకు సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కమిటీకి గ్రామ సర్పంచ్ అధ్యక్షుడిగా, స్థానిక అంగన్వాడీ ఉపాధ్యాయుడు కార్యదర్శిగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మతపెద్దలు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీలు బాల్య వివాహాలను అడ్డుకోవడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయడం, పిల్లలపై జరిగే వేధింపులను నిరోధించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తాయని చెప్పారు. ములుగు జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు.

## ఆపత్కాలంలో పిల్లలకు సహాయం.

ప్రమాద పరిస్థితుల్లో ఉన్న చిన్నారుల రక్షణ కోసం ఉచిత సహాయ దూరవాణి సంఖ్యలు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. మహిళల రక్షణ, సహాయం కోసం అందుబాటులో ఉన్న సేవల వివరాలను సిబ్బంది వివరణాత్మకంగా తెలిపారు. అలాగే మహిళల సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై కూడా అవగాహన కల్పించారు.

## అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ.

కార్యక్రమం ముగింపు సందర్భంగా బాలల హక్కులు, మహిళల హక్కులు, అత్యవసర సహాయ దూరవాణి సంఖ్యలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను ప్రాజెక్టు అధికారి కె. ముత్తమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పర్యవేక్షకులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ప్రజాపాలన కార్యక్రమం

ములుగు ప్రభాత వార్త,





ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ములుగు పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్టీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో కౌన్సిలర్లు కొత్త సరేందర్, నల్లల స్వాతి భరత్, పొడాల ఓం ప్రకాష్ పాల్గొన్నారు. కృష్ణ కాలనీలో వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, కౌన్సిలర్ గంద్రకోట వాణి హాజరై మహిళలతో మాట్లాడారు. బ్యాంక్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో కౌన్సిలర్లు మహమ్మద్ కుతుబుద్దిన్, బైకానీ అనూష పాల్గొన్నారు. పత్తిపల్లి1, 2 మరియు చింతకుంట అంగన్వాడీ కేంద్రాల్లో సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొని గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణపై సూచనలు ఇచ్చారు.

# అంగన్వాడీ సేవలపై గ్రామ స్థాయి సమీక్ష

**ములుగు ప్రభాత వార్త** ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ములుగు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామ పంచాయతీలు, పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గ్రామ ప్రతినిధుల అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ, గర్భిణీలు-బాలింతలకు అందుతున్న సేవలు, కేంద్రాల శుభ్రత, భద్రత వంటి అంశాలను పరిశీలించారు. అలాగే కేంద్రాల్లో ఉన్న సమస్యలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పందికుంట గ్రామంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ రమణారెడ్డి అంగన్వాడీ ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పోషకాహారంపై అవగాహన కల్పించి పిల్లలకు యూనిఫారాలు పంపిణీ చేశారు. సురక్షిత వాతావరణంలో పోషకాహారం అందిస్తూ అంగన్వాడీ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యమని సమగ్ర శిశు అభివృద్ధి అధికారి శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు : డీసీఎస్ఓ ఫైసల్ హుస్సేన్.

**ములుగు, జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ కన్వీనర్ సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్ తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా యధావిధిగా కొనసాగుతోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నదని తెలిపారు. సరిపడా నిల్వలు ఉన్నందున వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. మార్చి 16న జిల్లాలో మొత్తం 1,402 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు డెలివరీ చేసినట్లు వెల్లడించారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు జిల్లాలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ వినియోగంపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ నెల 17వ తేదీ వరకు కమర్షియల్‌గా వినియోగిస్తున్న 46 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు సీజ్ చేయగా, 30 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. గ్యాస్ సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నంబర్ 18004257109 ద్వారా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



కలెక్టరేట్ ఆవరణలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) స్ట్రాంగ్ రూమ్ గోదాంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, రికార్డులు, సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిప్రమాదాలు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తదితర పరికరాలను తనిఖీ చేసి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈవీఎంల భద్రత విషయంలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, తనిఖీ అనంతరం గోదాం తిరిగి సీల్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నవోదయ సీట్లు సాధించడంలో అగ్రస్థానం

**కస్తూరి మోనిక రామ్ కిషోర్.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామంలో సిద్దార్థ హై స్కూల్ లో నవోదయలో సీట్లు సాధించడంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అగ్రస్థానంలో ఉందని నవోదయ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కస్తూరి మోనిక రామ్ కిషోర్ అన్నారు. మోనిక రామ్ కిషోర్ మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక సీట్లు సిద్దార్థ హై స్కూల్ నుండి రావడం ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా 2026 సంవత్సరంలో లో కూడా సిద్దార్థ పాఠశాల నుండి నవోదయ 12 సీట్లు సాధించి విజయభేరి మోగించడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.

# కాంగ్రెస్ హామీలు కాగితాలకే పరిమితం

**మల్లంపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు బైకానీ మహేందర్ యాదవ్.**



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మల్లంపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు బైకానీ మహేందర్ యాదవ్ విమర్శించారు. మంగళవారం మల్లంపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని అన్నారు. నిరుద్యోగ భృతి, రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి పథకం వంటి కీలక హామీలు అమలులో కనిపించడం లేదని విమర్శించారు. మండలంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, ధరణి సమస్యలు వంటి స్థానిక సమస్యలపై అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండిగా వెంకన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కంతి హరీష్, మండల సీనియర్ నాయకులు బొమ్మ రతి, సారన్న, బండి బాబు, పోతారాజు రమేష్, గొట్టె ముక్కల నరేష్, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, మనోహర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ఢీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలి...

**జిఎస్పి జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**

**ఉపాధి కోల్పోతున్న ఆదివాసులు ప్రజలు...**

**కొమరం భీం ఆదర్శంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుడతాం...**



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక ఢీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలనీ గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎదురు గుట్టల సమీపంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల సమావేశంలో చర్ల మండల వర్కింగ్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, వెంకటాపురం మండలాల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన సుబ్బంపేట, యకన్నగూడెం, ఎదిర, సూరవీడు, కొండాపురం, ఆలుబాక, రామచంద్రపురం తదితర ఆదివాసీ గ్రామాలకు, ఢీ సెల్టింగ్ విధానాన్ని తీసుకు రావడం వల్ల ఆదివాసీ ప్రజలకు తీరని అన్యాయం చెయ్యడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ఢీ సెల్టింగ్ విధానం వల్ల, తీరా ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బ దెబ్బతింటాయని అన్నారు. ఇసుక కొత్త పాలసి విధానం వల్ల ఆదివాసులకు ఎలాంటి ఉపాధి ఉండదని, 5వ షెడ్యూల్డు ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం విధి విధానాలు ఉండాలని, ఇసుక ఢీ సెల్టింగ్ కొత్త పాలసీ రద్దు చేసి, ఇసుక పాత విధానాలను కొనగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆదివాసీ ప్రజలను ఏకమం చేసి మరో కొమరం భీం ఆదర్శంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ అరుణ్, పూనెం రవి కిరణ్, కోరం బన్నీ, బుగ్గ అశోక్, తదితరులు పాల్గొన్నారు

# మసీద్ కాంపౌండ్ వాల్ నిధులు ఇచ్చిన మంత్రి సీతక్కకి ధన్యవాదములు తెలిపిన ముస్లింలు.

**మంగపేట మార్చి17, ప్రభాత వార్త.**



మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముస్లింలు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం మంగపేట మండలం లోని దొమేడ గ్రామం లోనీ మసీద్ కు చుట్టూ ప్రహరీ గోడ కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి తెలియజేసిన వెంటనే స్పందించి రూపాయలు 6 లక్షలతో కాంపౌండ్ వాల్ నిధులు మంజూరు చేయగా మంగళవారం నిర్మాణ పనులను మత పెద్దలు మొల్ సాహెబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులచే ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క చిత్ర పఠనికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమనులు అదేవిధంగా రంజాన్ పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఇది చాలా పవిత్రమైన నేల గా వారు భావిస్తారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చే ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పంపగా కాంగ్రెస్ పార్టీ నాయకులచే వారికీ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మాజీ పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు, మహ్మద్ ఆశీ, అచ్చులు, కొమరం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చి 17**

అంగన్వాడి సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ ప్రేమలత అన్నారు. స్థానిక తీగల వాయి అంగన్వాడి 2 సెంటర్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగాఅంగన్వాడి పర్యవేక్షణ మరియు సలహాలు సేవలు అనే నినాదంతో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ ఏర్పాటు చేశారు . ఈ కమిటీలో చైర్మన్ గా స్థానిక సర్పంచ్, వార్డ్ మెంబర్ పిల్లల తల్లులు కిశోర బాలిక, అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్, వివో సభ్యురాలు ఈ కమిటీలో సభ్యులుగా ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా సిడిపిఓ ప్రేమలత మాట్లాడుతూఅంగన్వాడి సెంటర్లో అందించే ఆరు సేవలు సలహాలు సంప్రదింపులు విద్య వైద్యం ఆరోగ్యం పోషణ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కమిటి ప్రతి నెల సమావేశం నిర్వహించి కేంద్రంలో జరిగే ప్రతి అంశము చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లలో అందించే పౌష్టిక ఆహారం గుడ్లు పాలు భోజనం బాలామృతం వంటి పౌష్టికాహారం వల్ల పిల్లలకు మంచి ఆరోగ్యంతో పాటు తెలివితేటలు శరీర దృఢత్వం గర్భిణులకు శిశువు బరువుతో పెరగడం ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారి పుట్టినరోజు వేడుకలు కమిటీ సభ్యుల మధ్య జరిపారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీవిద్య , వార్డ్ మెంబర్ శాంతకుమారి, అంగన్వాడి టీచర్ వసంత భవాని శకుంతల ఆశా వర్కర్ నాగమణి గర్భిణులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# ఇంచెంచెరువు పల్లెలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండలం పరిధిలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో మంగళవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేజ్ హెల్పింగ్ అండ్ ఫౌండర్ కామ అశోక్ మాట్లాడుతూ, రోడ్డు పనులు ఇప్పటికే చాలా కాలంగా ఆలస్యమవడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం నిర్మించబడుతున్న బీటీ రోడ్డు పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, పటిష్టంగా, దీర్ఘకాలం నిలిచే విధంగా నిర్మించాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్‌ను కోరారు. ముఖ్యంగా రోడ్డు పనులు పూర్తికావడంలో సహకరించిన పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సభావత్ సరిత, బొద్దు రాజ్, ఆగే రాజు, ఎడ్ల మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం

**మంగపేట మార్చి17, ప్రభాతవార్త.**

రాష్ట్రం లో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు వరమని మాజీ పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మంగళవారం మంగపేట మండలం లోని దోమడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇల్లు అని ఇళ్లకు అర్హత కలిగిన లబ్ధిదారులు తోరుగు జయలక్ష్మి నాగయ్యల ఇల్లు గృహ ప్రవేశంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు, మహ్మద్ ఆశీ, అచ్చులు, కొమరం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ కు ఎంపికైన మెరిట్ స్కూల్ నలుగురు విద్యార్థులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రం లోని మెరిట్ విద్యాసంస్థల నుండి జవహర్ నవోదయ కు బి. సహర్ష్ జిల్లా 43వ ర్యాంకు సాధించినట్లు సంస్థ కరస్పాండెంట్ పి కిరణ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం కిరణ్ మీడియాతో మాట్లాడుతూ, మెరిట్ స్కూల్ నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని, 43వ ర్యాంకు సాధించి జవహర్ నవోదయకు ఎంపికైన సహర్ష ను అభినందిస్తున్నామని అన్నారు. ఈ మేరకు విద్యార్థిలని పాఠశాల ప్రిన్సిపల్ పి. గౌతమి కిరణ్ లు కూడా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని గొప్ప స్థానంలో నిలవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలి

**పరకాల మార్చి 17 (ప్రభాతవార్త )**

ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద రావు, డాక్టర్ సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు.యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి, వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం హామీలను నెరవేర్చాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని,ఆ దరఖాస్తులను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కాళీ ప్రసాదరావు కోరారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు,వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.నివాస,ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో



ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలన్నారు. రేషన్ కార్డుల ఏరివేత నిలిపివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్,గుజ్జ సత్యనారాయణ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్ లాల్, మేఘనాథ్, కౌన్సిలర్లు విజయ్ కుమార్,పూర్ణా చారి, లావణ్య శ్రీధర్, పరకాల రూరల్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, పరకాల అధ్యక్షులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 17 .**



గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం విఫలమైనందున బీజేపీ ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం పై పోరుబాట పట్టింది అని దీనిలో భాగంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు రాయపర్తి బీజేపీ మండల అధ్యక్షులు నూనె అనిల్ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ గార్కి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ హాజరై మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలు,అలవి కానీ హామీలతో గద్దె నెక్కిన రేవంత్ సర్కారు వాటిని అమలు చేయడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్సషన్లు వెంటనే మంజూరి చేయాలని, రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళను వెంటనే పేదలకు అందించాలని,కళ్యాణలక్ష్మి పథకం క్రింద అర్హులైన వారికి వెంటనే లక్ష రూపాయలు చెక్కు మరియు తులం బంగారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మొన్నటి వరకు ఎన్నికలలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మొదలు పెట్టాలని, రాయపర్తి మండలంలో పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వడ్లకొండ రవి,గడ్డం నరేంధర్.బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్ ఎస్ డి ఇస్మాయిల్ మండల ప్రధాన కార్యదర్శిలు మందపురి రాజు నిమ్మల అనిల్ యువ మోర్చా జిల్లా అధికార ప్రతి నిధి పెండ్యాల గణేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు గట్టికల్లు ఉపసర్పంచ్ చిర నాగరాజు భద్ర నాయక్ గోరంట్ల ప్రభాకర్ మండల కార్యదర్శి కొంగ అశోక్ యువమోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ మండల నాయకులు బండారు దినేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## నీరుకుళ్ళలో రేణుక ఎల్లమ్మ బోనాలు

**ఆత్మకూర్, ప్రభాత వార్త మార్చి 17**

భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన రేణుక ఎల్లమ్మ దేవతకు మహిళలు బోనాల మొక్కులు చెల్లించుకుని మనసారా వేడుకుంటారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలలో రెండవ రోజు ప్రతి ఇంటి ఇంటి నుంచి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి బోనాలు తయారు చేసుకుని పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, కుడుక, పోక ఖర్జూర పండ్లు, బెల్లం శాఖ పట్టుకొని కుటుంబాల సమేతంగా డబ్బు చప్పులు, మేళ తాళాలు, శివసతుల పూనకాలతో వెళుతున్న మహిళలకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నీళ్లు ఆరగించి మనసారా వేడుకుంటున్నారు. గ్రామం నుంచి దేవాలయం వరకు దారి పొడుగునా కొబ్బరికాయలు కొడుతూ బోనాలకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. రాత్రి వరకు దేవాలయం చేరుకొని విశేష పూజలను పంబాల పూజారులు నిర్వహించి రేణుక ఎల్లమ్మ దేవతకు మొక్కులు మహిళలు చెల్లించుకుంటారు. భక్తులను చల్లంగా చూస్తే చల్లని తల్లి రేణుక ఎల్లమ్మ అనుగ్రహం కలగాలని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలను నిర్వహిస్తారు సాయంత్రం నుండి



తెల్లవారు జాము వరకు నిర్వహించే పూజలో పాల్గొని భక్తులు తన్మయం చెందుతారు. అమ్మ ఆశీస్సులు ఉంటే విజయం మాదేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఈ ఉత్సవాలకు నీరుకుల్లా గ్రామానికి చెందిన భక్తులే కాకుండా మండలం జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం పెద్దమనుషులు గోడిశాల మధు గౌడ్, పెరుమాండ్ల మహేందర్ గౌడ్, పైడిపెల్లి సాంబయ్య గౌడ్, సీనియర్ జర్నలిస్టు కోల రాజేందర్ గౌడ్, తడక రాజమోళి గౌడ్, కోటగిరి రాజేందర్ గౌడ్, గాజర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**నడికుడ,మార్చి 17(ప్రభత వార్త):**



నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించి ఇంటి పన్నుల వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇంటి పన్నులు, పారిశుద్ధ్య నిర్వహణ, పాఠశాలకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుపతి, ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ రాణి, ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఔదార్యం చాటిన వరంగల్ 2 డిపో ఉద్యోగస్తులు

**మార్చి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఇటీవల ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెంది ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో రోడ్డున పడటం తో విషయాన్ని తెలుసుకుని వరంగల్2 డిపో ఉద్యోగులు, అధికారులు దయార్థ హృదయులై 83 మంది స్పందించి 40 వేల రూపాయలు అట్టి కుటుంబానికి వరంగల్ 2 డిపో డిపో మేనేజర్ ఎం రవిచందర్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జె. భవాని, సీఐ జనరల్ శ్యామ్, డిపో సీనియర్ నాయకులు వీసీ కుమార్, ఎన్. అబ్బయ్య, సీహెచ్. మమత మరియు ముత్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు వరంగల్2 డిపో ఉద్యోగస్తులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్‌బిఐ సి ఎస్ ఆర్ కింద బాలికలకు సైకిళ్లు పంపిణీ



**ధర్మసాగర్ /వేలేరు మార్చి 17 (ప్రభాతవార్త )**

వేలేరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్యక్రమం కింద 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న క్లాస్ టాపర్ బాలికలకు సైకిళ్లు, కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బిల్లా యాదగిరి, బ్యాంకు మేనేజర్ కుమారస్వామి పాల్గొన్నారు. జిల్లాలోని 480 పాఠశాలల్లో 10 పాఠశాలలకు మాత్రమే ఎంపికలో వేలేరు పాఠశాల చోటు దక్కడం విశేషమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలు ఏకం కావాలి

**ధర్మసాగర్ మార్చి 17 (ప్రభాతవార్త )**



: హనుమకొండ జిల్లా మడికొండ గ్రామంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్మిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్మిక రత్న, శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి,రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పానుగంటి కాలేబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ, కార్మిక సంఘాలు అన్నీ ఏకమై కార్మికులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్స్ కార్మిక సంక్షేమానికి అనుకూలంగా లేవని విమర్శించారు.దేశవ్యాప్తంగా జరిగిన ధర్నాలు, భారత్ బంద్‌లకు సరైన ఫలితం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నెల 30న జనగామలో జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు, సర్పంచులు మరియు కార్మికులు పాల్గొన్నారు.




## కుట్టు శిక్షణ ను వినియోగించుకోవాలి

**పరకాల మార్చి 17 =ప్రభాతవార్త**

)పరకాల పట్టణంలోని 12వ వార్డు ఆకుల వాడ లో గత ఏడాది డిసెంబర్ 15న సిరి స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ ఏర్పాటు చేశారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు మంగళవారం వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు కుట్టు అల్లికలతో వారి కుటుంబాలకు ఆర్థికంగా నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ టీచర్లు తులసి,అశోక్,అరుణ లావణ్య,దీపిక, కవిత, విజయ్ కుమారి ,రజిత, లావణ్య, రమ్య, శిరీష పాల్గొన్నారు.

### ప్రగతి ప్రణాళిక ఉత్తిదే..

# కాగితాలకు ఫోటోలకే పరిమితమైన పారిశుధ్య పనులు

వర్ధన్నపేట/మార్చి 17 ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా, గత పది రోజులుగా నిర్వహించాల్సిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అట్టర్ ప్లాఫ్ అయ్యాయి. వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాలు, వర్ధన్నపేట మున్సిపాలిటీ లో బాగు చేస్తామని, అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు ఆర్భాటంగా ప్రకటించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం తూతూ మంత్రం గానే సాగింది.

**బ్లీచింగ్ లేదు.. ఫాగింగ్ జాడ లేదు**

ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం 5వ రోజు వీధులన్నింటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, 8వ రోజు ఫాగింగ్ నిర్వహించాలి. కానీ, మెజారిటీ గ్రామ పంచాయతీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ నిల్వలు కూడా లేకపోవడం గమనార్హం. దోమల నివారణకు వాడాల్సిన ఫాగింగ్ యంత్రాలు రిపేర్లకు పరిమితమయ్యాయి, అసలు కొన్ని గ్రామపంచాయతీ లల్లో అందుబాటులోనే లేవు. ఫలితంగా దోమల తో సీజనల్ వ్యాధులు ప్రబలే



ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వీధి కుక్కల స్వైరవిహారంఅధికారుల మౌనం**

9వ రోజు ప్రణాళికలో భాగంగా వీధి కుక్కల సర్వే, వాటికి సంతానోత్పత్తి నియంత్రణ టీకాలు వేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అయితే, గ్రామాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నా, చిన్నారులపై దాడులు జరుగుతున్నా పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ పది రోజుల్లో ఒక్క కుక్కకు కూడా టీకా వేసిన దాఖలాలు లేవని స్థానికులు విమర్శిస్తున్నారు.

**విఫలమైన యాక్షన్ ప్లాన్**

అధికారులు కేవలం ఫోటోల కోసం కొన్ని చోట్ల పనులు చేసి చేతులు దులుపుకున్నారు, కాగితాలల్లో మాత్రం పనులన్నీ చేస్తున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు అంతే కా బ్లీచింగ్ కొనేందుకు, మిషన్లు రిపేర్ చేయించేందుకు కొత్త ఫాగింగ్ మిషన్లు కొనుగోలు చేసేందుకు నిధులు లేవని పంచాయతీలు సాకులు చెబుతున్నాయి. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచకపోవడంతో కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారు అనేది కొసమెరుపు. పది రోజుల ప్రణాళిక ముగిసినా, గ్రామాల్లో మురికి కాలువలు అలాగే ఉన్నాయి, దోమల మోత తగ్గలేదు. ప్రజా ధనం వృధా అవుతున్నా, పనులు జరగకపోయినా అధికారులు మాత్రం అంతా బాగుందని నివేదికలు పంపడం విచారకరం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఈ పది రోజుల పనులపై సమగ్ర విచారణ జరపాలని, విధుల్లో నిరక్ష ్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గీసుగొండ తహసీల్దార్‌కు వినతిపత్రం

### బీజేపీ జిల్లా,రాష్ట్ర నాయకులు

గీసుగొండ ప్రభాతవార్త.



ఇక సహించదు తెలంగాణ అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాం చందర్ రావు,జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసిస్తూ గీసుగొండ బీజేపీ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ఖిదొంతి దేవేందర్ రెడ్డిఖి మాట్లాడుతూ.., అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్ర పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రైతు భరోసా, పెన్షన్లు, నిరుద్యోగ భృతి, కల్యాణ లక్షి ్మ వంటి ఏ హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. పెట్టుబడి సాయం అందక రైతులు అప్పులపాలవుతున్నారని, ఆసరా పెన్షన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, రాధారాపు శివకుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బిల్లా రమేష్, గోదాసి అశ్విన్ కుమార్,15,16 డివిజన్ అధ్యక్షులు ల్యాదెళ్ల ప్రభాకర్, జంగిలి ప్రసన్న తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖురాన్ పఠనం పూర్తి చేసిన భక్తులకు తోఫా

### గౌరవ సత్కారం చేసిన మసీద్ కమిటీ సభ్యులు

వరంగల్ సిటీ మార్చి 17 ప్రభాతవార్త



పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఖురాన్ పఠనం పూర్తి చేసిన ఇమామ్, మోజన్ ఇద్దరు భక్తులను మసీదు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ రఫీక్ సాహిబ్ ఘనంగా సత్కరించి బహుమతి అందజేశారు. మంగళవారం వరంగల్ నగరం ఇంతేజర్ గంజ్‌లోని ఉస్మానియా మసీదులో తరావీహ్ నమాజ్ అనంతరం పవిత్ర ఖురాన్‌ను పూర్తి చేసిన ఇమామ్, మోజన్ ను అభినందించి, ఐఫోన్‌తో పాటు విలువైన బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ముహమ్మద్ రఫీక్ సాహిబ్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా తరావీహ్ నమాజ్ సమయంలో పవిత్ర ఖురాన్ పఠనం పూర్థి చేసిన భక్తులు అల్లాహ్ కృపకు పాత్రులు అయ్యారని అన్నారు. ఇలాంటి భక్తులను అభినదించడం సంతోషంగా ఉందని వీరు మరి కొందరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మసీదు ముఅజ్జిన్ అయిన హాఫిజ్ ముహమ్మద్ హబీబ్ సాహిబ్‌కు కూడా ఒక విలువైన మొబైల్ ఫోన్, ఇతర బహుమతులు నగదును అంద జేయడం జరిగిందని తెలిపారు. రంజాన్ మాసంలోని షబ్బే మేరాజ్ రాత్రి ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. తరావీహ్, సామూహిక ప్రార్థన అనంతరం ప్రార్థన ముగింపులో, మసీదులోని భక్తులు ఇమామ్ ఖతీబ్‌ల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ముహమ్మద్ అలీ, ఉపాధ్యక్షుడు ముహమ్మద్ నజీర్, ట్రస్టీ ముహమ్మద్ జాఫర్, సంయుక్త కార్యదర్శి ముహమ్మద్ రషీద్ సహా మసీదు కమిటీ సభ్యులు, ఇతర సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కొనాయమాకుల గ్రామంలో మొక్కజొన్న క్షేత్ర సందర్శన

### వ్యవసాయ శాస్త్రవేత్తల రాక

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండల పరిధిలోని కొనాయమాకుల గ్రామంలో "నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ "పథకం కింద మొక్కజొన్న మెరుగైన సాగు పద్ధతుల ప్రదర్శన క్షేత్రాలను, ఇతర పంట పొలాలను మంగళవారం అధికారులు, శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఎస్ ఎం వరంగల్ జిల్లా కన్సల్టెంట్ సారంగం , వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయి ప్రదర్శనలు:**

రైతుల పొలాల్లో (విత్తన శుద్ధి) , (భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా) వినియోగంపై రైతులకు ప్రత్యక్షంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జీవన ఎరువుల వినియోగంపై ఈ క్రింది సూచనలు చేశారు:

ట్రైకోడెర్మా విరిడి వినియోగం:పి.ఎస్.బి వినియోగంప్రధానమైనవి . వీటి వినియోగంపై అనుమానాలు ఉంటే విస్తరణ అధికారులను కలవచ్చు.మండల వ్యవసాయ అధికారి వివరిస్తూ కొనాయమాకుల రైతువేదిక లో పై జీవసంబంధ శిలీంద్ర నాశిని , జీవన ఎరువులు సబ్సిడీ పై అందుబాటులోఉన్నాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్ర రాజు, రైతురహీమ్ పాషా, వ్యవసాయవిస్తరణాధికారులు రజిని, స్మిత, గీత, ప్రియాంక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వ్యవసాయ పరిశోధకులు మా క్షేత్రాలకు రప్పించిన మా మండల వ్యవసాయాధికారికిమండల రైతులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా సమస్యలు పరిష్కారిస్తా

### సర్పంచ్ రాజు

వర్ధన్నపేట/మార్చి 17 ప్రభాత వార్త

రానున్న వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు నీరు, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా సాగుతున్నామని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ సినపల్లి రాజు అన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న దళిత స్మశాన వాటికలో నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కరించేందుకు మంగళవారం స్మశాన వాటిక ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను గ్రామ సర్పంచ్ సినపెల్లి రాజు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. స్మశాన వాటికల వద్ద నీటి సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, ఈ బోరు మోటార్ ఫిట్టింగ్ పనులను పూర్తి చేశామని అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేద అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆగపాటి రాజు, అరెల్లి నాగన్న, బాస్కురీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి గ్రామసభలే పునాదిసర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్

వర్ధన్నపేట/మార్చి 17 ప్రభాత వార్త

గ్రామ అభివృద్ధిలో గ్రామసభల పాత్ర కీలకమని నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను గుర్తించి, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష ్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా సమస్యగా ఉన్న చెరువు కట్టపై ముళ్లపొదలను తొలగించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని,



వీధి దీపాలు, పారిశుధ్యం, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. రాబోయే 99 రోజుల ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, కార్యదర్శి షేక్ హుస్సేన్, వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో కృత్రిమకొరత సృష్టిస్తే కఠినచర్యలు తప్పవు

**- జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీతో సమీక్ష**
**- గ్యాస్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ ముఖ్యం**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వల్లో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరా, నిల్వలపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జిల్లాస్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ (డీఎల్ఈఎస్ఎంసీ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ అమలు, ప్రస్తుత గ్యాస్ సరఫరా, నిల్వల పరిస్థితిపై క్షుణ్ణంగా ఆయాశాఖల సంబంధిత అధికారుల ద్వారా ఆరాతీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో డిమాండ్‌కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో ఉన్నాయని, కృత్రిమకొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కమిటీ సభ్యులు గ్యాస్‌సరఫరా ఇబ్బందులపై పరిశీలన చేయాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్‌గా వాడితే చట్టపరమైన చర్యలు తప్పవఅదేవిధంగా జిల్లాలో గ్యాస్ సిలిండర్‌లను రవాణా చేస్తున్న వాహనాలకు జీపీఎస్ ట్రాకర్‌ను పక్కాగా అమర్చి, ఆ వాహన స్థానం ఎక్కడ ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిస్పష్టంచేశారు. రెండుకంటే ఎక్కువ సిలిండర్లు ఉంటే, ఆ సిలిండర్లను సీజ్ చేయాలని సూచించారు. చెక్ పోస్టులవద్ద పటిష్ట భద్రత నడుమ వాహనాలను తనిఖీ చేయాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కనీసం 5రోజులకు సరిపడా నిల్వలు ఉండేవిధంగా సరిచూసుకోవాలని ఎల్పీజీ సభ్యులకు సూచించారు. సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం, విక్రమ్, డీడబ్ల్యూఓ కోదండరాములు, రవాణశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్, సభ్యులు, డిస్ట్రిబ్యూటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట టోకరా.. లక్షలు వసూల్..!

**- నలుగురి నిందితుల అరెస్ట్**

జనగామ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, పెట్రోల్‌బంక్‌లు ఇప్పిస్తామని అమాయక ప్రజల నుంచి లక్షలాది రూపాయలు దండుకుని మోసం చేసిన ముఠాను జనగామ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని ప్రధాన నిందితుడితో సహా నలుగురుని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. సంఘటనకు సంబంధించి జనగామ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పండరి చేతన్ నితిన్ తెలిపిన వివరాలు.. జనగామ పట్టణానికి చెందిన బెలిగిని శివకుమార్ వృత్తిరిత్యా పురోహితుడిగా పనిచేస్తూ తనవద్దకు వచ్చే అమాయక ప్రజలను పరిచయంచేసుకుని వారికి నమ్మకం కలిగించే విధంగా తనకు ఉన్నతస్థాయి రాజకీయనాయకులు, మంత్రులు భట్టి విక్రమార్క, కొండా సురేఖ తోపాటు ఐపీఎస్ అధికారి సజ్జన్నార్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నమ్మించేవాడని, అలాగే తాను జనగామలో పెట్రోల్‌బంక్ ప్రారంభించబోతున్నానని, మంత్రులు, అధికారుల అండతో ఉద్యోగాలు, పెట్రోల్‌బంక్‌లు ఇప్పిస్తానని ఆశ చూపించి వారినుంచి మోసపూరితంగా సేకరించిన డబ్బులను తన అల్లుడు కరీంనగర్ జిల్లా చిగురుమామిడికి చెందిన సాయిచరణ్, హుజురాబాద్ మండలం దమ్మక్కపేట గ్రామానికిచెందిన ఇల్లందుల శ్రీనివాస్, హన్మకొండ గోపాలపురంకు చెందిన ధరావత్ రాజేష్‌లకు చేరవేసేవాడని తెలిపారు. అనంతరం ఈ నలుగురు కలిసి డబ్బులను తమ వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుని విలాసవంతమైన జీవితం గడిపేవారన్నారు.

**- బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు..:**

మాయమాటలతో అమాయకులను ఉద్యోగాల పేరిట మోసం చేసిన ముఠా విషయమై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, బాధితుల ఫిర్యాదు మేరకు డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ పండరిచేతన్ నితిన్ పర్యవేక్షణలో రంగంలోకి దిగిన జనగామ పోలీసులు నిందితులపై నిఘా



ఉంచగా మంగళవారం మధ్యాహ్నం హన్మకొండ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్ సమీపంలో నిందితులు ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ ఎం.భరత్ సిబ్బందితో కలిసి మెరుపుదాడిచేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాన్ని వరంగల్ సీపీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మహిళాసంఘాలు వ్యవసాయరంగంలో ముఖ్యపాత్ర వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

జనగామ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :



మహిళా సంఘాలు వ్యవసాయరంగంలో ముఖ్యపాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ ప్రతినిధులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్నసాగు, కొనుగోళ్లు విస్తృతమైనందున వాటికి సంబంధించిన కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలకు వరిధాన్యం కొనుగోలులో అనుభవం ఉన్నందున వారికి ప్రాధాన్యతనిస్తే బాగుంటుందని, దీనికోసం అవసరమైన ఏర్పాట్లుచేసి ఆసక్తిగల సంఘాలను గుర్తించి వెంటనే నివేదిక తయారు చేయాలని సూచించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు మాత్రమే కాకుండా ఇతర స్వయం సహాయక సంఘాలకు కూడా ప్రాధాన్యత కల్పించి, ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జిల్లాకు కేటాయించిన డ్రోన్లను మహిళా సంఘాల ద్వారా ఇస్తే రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇందుకుగాను ఆసక్తిగల మహిళా సంఘాలనుంచి దరఖాస్తులు తీసుకొని, వారి ద్వారా డ్రోన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఎరువుల కొరత లేకుండా గ్రామస్థాయిలో రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు సులభంగా, కాలానుగుణంగా అందించడానికి మహిళా సంఘాలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, ఏడిఏలు, అడిషనల్ పీడీలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమైక్యభవన నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

జనగామ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తిలో నిర్మాణమవుతున్న జిల్లా సమైక్య భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఇప్పటివరకు జరిగిన భవన



నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకుని మిగతా పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ వసంత, పీఆర్‌ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



# ఎస్టీ హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జనగామ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టె మెనూ, స్టాక్ రిజిస్టర్ తో పాటు కిచెన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ ను వివరాలడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు అందాల్సిన ప్రతి ఒక్కటి అందించాలని, ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, షామీర్పేట గ్రామ సర్పంచ్ గణిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని

**అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి లేఖరాయాలని వినతి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆర్‌బీఐ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటోముద్రించాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి లేఖరాయాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటోసాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ హైదరాబాద్ మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఈ దేశంలో బ్యాంకుల ఏర్పాటుకు కృషి చేసింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఫోటోను కరెన్సీ పై ముద్రించాలని డిమాండ్ చేయగా తెలంగాణ సంక్షేమశాఖ మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ న్యాయమైన డిమాండ్ సాధనలో భాగస్వామ్యంగా చెబుతామని, ఈ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి లేఖరాయటం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దత్రపు నరేష్‌కుమార్, గొర్రె దేవదాస్, శ్రీపతి సురేష్, జండ్యాల ప్రవీణ్, నల్లా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేదికలో మహిళా సర్పంచ్ స్థానంలో భర్త..!

నర్మెట, మార్చి 17 ప్రభాతవార్త :

భార్య స్థానంలో భర్తను అధికార కార్యక్రమంలో కూర్చొబెట్టి మండలంలోని వెల్దండ రైతువేదికలో అధికారులు ప్రొటోకాల్ విస్మరించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. నర్మెట మండలంలోని వెల్దండ గ్రామంలోని రైతువేదికలో వెల్దండ క్లస్టర్ పరిధిలోని వెల్దండ, అమ్మాపురం, కన్నెబోయినగూడెం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ కంతి ఆంజనేయులు, కన్నెబోయినగూడెం సర్పంచ్ బానోత్ రమేష్ పాల్గొన్నారు. అమ్మాపురం సర్పంచ్ బొలగాని రేఖ బదులుగా ఆమె భర్త బాపురాజును సభావేదికపైకి మండల అధికారులసాక్షిగా వేదికపైకి ఆహ్వానించారు. ప్రభుత్వం, మంత్రులు భార్యస్థానంలో భర్తలు పెత్తనం చెలాయించొద్దని చెబుతున్నా క్షేత్రస్థాయిలో వాటి అమలుకు నోచుకోవడం లేదనేది నిదర్శనంగా నిలుస్తుంది. ఇప్పటికైనా మహిళలకు రాజకీయంగా అవకాశం కల్పించాలని మహిళా ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# నర్సంపేట వార్త

# భూసారాన్ని సంరక్షించుకోవాలి: కలెక్టర్ సత్యశారద



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

రసాయనిక ఎరువులు, పురుగుమందులతో రోజు రోజుకు భూసారం దెబ్బతింటుందని రైతులు భూసారాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై రైతులనుద్దేశించి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన, శిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు భూమి సారాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. ఎక్కువగా పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల ఆరోగ్య సమస్యలకు వస్తున్నాయని, వాటి నివారణకు పురుగు మందులు లేని నాణ్యమైన ఆహారం అవసరమని తెలియజేశారు. రసాయ నాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పెంచవచ్చని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు సహజ వ్యవసాయం కోసం అవసరమైన నేచురల్ ఫార్మింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి కృష్ణ, నర్సంపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, ౹ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఆర్డీవో ఇఫ్తారు విందు



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు ముత్తోజిపేట మజీద్‌లో తిప్పర్తి శ్రీనివాసరావు ఆర్డిఓ ఆఫీస్ డీఏవో ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు కఠోర దీక్షతో పాటించి అల్లా యొక్క కరుణ కటాక్షాలు పొందుతారని ఈ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి నా ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు విరమింప చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడు అందరిని క్షేమంగా ఉంచాలని అందరి కోరికలు నెరవేరాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ జలపతి రెడ్డి, ఆనంద్, రికార్డ్ అసిస్టెంట్ యం డి మహబూబ్ అలీ, మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి రఫీ పెద్ద, ఉపఅధ్యక్షులు యం డి అల్లావుద్దీన్, కోశాధికారి ఎండి రహీం, నర్సంపేట మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ యం డి చాంద్ పాషా, గౌరవ అధ్యక్షులు ఎండి సాధిక్ పాషా, ఎండి యాకూబ్ పాషా, ఎండి అబ్దుల్లా, ఎండి రజాక్ ఎండి రఫీ చిన్న, యండి.అబ్బాస్ అలీ, ఎండి అజార్, ఎండి షరీఫ్, ఎండి అక్బర్, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పంటల అభివృద్ధిపై జాతీయ సదస్సు



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

9 రోజుల ప్రజా పాలన-పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా (పీఎం ఉష) సహకారంతో రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ – ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సును జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఐఏఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. ఉపకులపతి ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వృక్షశాస్త్ర పరిశోధనలు వ్యవసాయ అభివృద్ధికి కీలకమని తెలిపారు. సదస్సులో ప్రముఖులు ప్రొ. వర ప్రసాద్, ప్రొ. ఎన్. రామస్వామి, ప్రొ. ఎం.డి. ముస్తఫా, ప్రొ. బత్తిని చంద్రమౌళి, ప్రొ. జి. పోషయ్య తదితరులు పాల్గొని పంటల అభివృద్ధి, బయోటెక్నాలజీ, పరిశోధన అవసరాలపై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ మాట్లాడుతూ పరిశోధనలకు కళాశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సదస్సు కన్వీనర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీసంక్షేమసంఘం నియోజ కవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్, పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్‌ల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులతో కలిసి అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ ఉమారాణి కి వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ కోసం కనీసం రూ. 10వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవిం చారు. బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహి స్తుం దని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడి చిన హామీలు అమలు కాలేదన్నారు. ఫీజు రియం బర్స్ మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు కొనసాగించలేని పరిస్థితి నెలకొనడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కేటాయించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా ఫీజు రెయిన్బర్స్మెంట్ మెంట్ పథకాన్ని రద్దు చేయాలనే కుట్రలు జరుగు తున్నాయని అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొనగాని రవీందర్, మోర్తాల రారాజ్, కదారి సురేష్ యాదవ్, నూనె రంజిత్ కుమార్, గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంటుక రాజ్కుమార్, కందికొండ సురేష్, తడిగొప్పుల ప్రవీణ్, బోళ్ల రవీందర్, కొప్పుల శేషు, ఆకుల కిషోర్, రమేష్,, శ్రీనివాస్, శేఖర్ బిక్షపతి, రవికుమార్ లతోపాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో సిబిఎస్ఈలో ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్ (సీబీఎస్ఈ)లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎన్.సి.సి విద్యార్థులను ఎంపిక చేశారు. ఇందులో 319 మంది విద్యార్థులు పాల్గొనగా 50 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇట్టి కార్యక్రమానికి హవల్దార్ కమలాకర్, నిషాద్ ఎన్.సిసి సెకండ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరుగు పందెం,లాంగ్ జంప్ మొదలైన శారీరక, మానసిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఇట్టి కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ ఎన్. సి. సి అనేది భారత సాయుధ దళాల యొక్క యువ విభాగం. ఇది పాఠశాల, కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణ ,నాయకత్వం, దేశభక్తిని నేర్పే స్వచ్ఛంద సంస్థ అని గుర్తు చేశారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్స్ తో కూడిన ఎన్. సి. సి ట్రై సర్వీసెస్ శిక్షణ ద్వారా విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు ఏ,బీ,సీ సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్లు ఉద్యోగ నియామకాలలో అదనపు పాయింట్లు చేర్చి రాత పరీక్షలో మినహాయింపు ఇస్తారని తెలిపారు.

## ఆఫ్-సైట్ మాక్ డ్రిల్స్‌తో అగ్నిప్రమాదాలను నివారించవచ్చు




నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

ఆఫ్-సైట్ మాక్ డ్రిల్స్‌తో గ్యాస్ పేలుళ్లు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. మంగళవారం ఆఫ్‌సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిశ్రమల్లో కర్మాగారం లోపల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం లేదా భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సురక్షితంగా బయటపడాల్లో ఒక అవగాహన అనేది వస్తుందని ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతాయని అని అన్నారు. అదేవిధంగా పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, టౌన్ ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి, పొన్నాల మనీషాప్రకాష్, ములుకల వినోదసాంబయ్య, కొంపల్లి వీణవిజేందర్ రెడ్డి, వేల్పుల శ్రీలత, ఇస్లావత్ రామగోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవార్త

పశు సంపదను పెంపొందించుకోవాలని పశువైద్యాధికారి బాలాజీ అన్నారు. మండలంలోని మల్లెపల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహించారు. 113 పశువులకు అన్ని రకాల పరీక్షలు చేసి గాలికుంటు టీకాలు వేశారు. పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవింద రంజిత్, వార్డు సభ్యులు గాదె శివాజీ, ద్యాగం రాణి, నర్సింగరావు, సిబ్బంది పావని, గోపాల మిత్ర ప్రసాద్, గ్రామస్తులు ద్యాగం శివాజీ, రమేష్, కొత్తపెల్లి రమేష్, ప్రదీప్, సంపత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించడంలో ముందున్నాం

**భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త**

కార్మిక సమస్యలను పరిష్కరించడంలో ముందున్నామని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్ వెల్లడించారు. భూపాలపల్లి ఐ ఎన్ టి యూ సి కార్యాలయంలో మంగళవారం గత రెండు సంవత్సరాలు గా సింగరేణి కార్మికులకు చేసిన అభివృద్ధి పనుల గురించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశాం, ఉద్యోగ నియామక వయోపరిమితి 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల



వరకు పెంచాం, ఔట్సోర్సింగ్ ద్వారా 80!! ఉద్యోగాలను స్థానికులచే భర్తీ చేపించాము , కోటి రూపాయల ప్రమాద బీమా, నూతన గనుల ప్రారంభోత్సవం, సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతీ యువకులకు వృత్తి నైపుణ్య కోర్సులను పూర్తి చేపించాం. ఈ విధంగా సింగరేణిలో పేరుకుపోయిన అనేక సమస్యలు పరిష్కరించడం జరిగింది అన్నారు. కార్మికులలో గుర్తింపు లేని సింగరేణి తెలంగాణా ఉద్యోగుల సంఘం , తల తోకలేని సంఘం , కనీసం ఎన్నికలలో డిపాజిట్ కూడా రాని, పట్టుమని పది మంది లేని సంఘం , కేవలం పేపర్ లో ప్రకటనల కు మాత్రమే ఆ సంఘం పరిమితమని ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగా బుచ్చయ్య , డిప్యూటీ జనరల్ సీక్రెటారీ రత్నం సమ్మిరెడ్డి, కార్యదర్శి రాజేష్ టకూర్, బ్రాంచ్ సెక్రటరీ రవి కిరణ్, సిరంగి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకాత్మ మానవ దర్శనం బిజెపి ప్రాథమిక సిద్ధాంతం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి

**చిట్యాల, మార్చి 17 ప్రభాతవార్త:**



1965 లో ఉపాధ్యాయ పండిట్ దీన్ దయాల్ ఏకాత్మ మానవ దర్శనం బిజెపి ప్రాథమిక సిద్ధాంతమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. మండలంలోని జూకల్ డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల కు చెందిన నాయకులకు జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశీధర్ రెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతులు జరిగాయి. సమావేశానికి ముఖ్య అతిథిగా చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై మాట్లాడారు. పండిట్ దీన్ దయాల్ చూపిన మార్గదర్శకాన్ని నేడు ప్రధాని నరేంద్ర మోడీ అమలుపరుస్తూ సుపరిపాలనను అందిస్తున్నట్లు చెప్పారు. పథకాలాన్ని అంత్యోదయ స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. 1953లో ప్రారంభమైన క్రమశిక్షణ యొక్క శిక్షణ తరగతుల సంప్రదాయం నీటికి కొనసాగుతున్నట్లు చెప్పారు. శిక్షణ తరగతులు పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు నాగపురి రాజమోళి గౌడ్, రాష్ట్ర నాయకుడు విన్నంపల్లి పాపయ్య, చదువు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్, మండల అధ్య క్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు గౌడ్, సర్పంచులు, ఉప సర్పంచ్ లు గొర్రె శశి కుమార్, తిరుపతి, శ్రీధర్, కుమార స్వామి, శ్రీనివాస్, రాజేందర్, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పలిమెలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

### ఏప్రిల్ 20 నుండి 26 మధ్య గృహప్రవేశాలకు సిద్ధం కావాలి

### జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్

**పలిమెల, మార్చి17, ప్రభాతవార్త**

మండలంలోని పలిమెల గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ మంగళవారం పరిశీలించారు. అలాగే పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన పంకెనలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన పీడీ లోకీలాల్, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఏప్రిల్ 20 నుండి 26 మధ్య మొదటి విడత గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంకెన సర్పంచ్ పాగె వైకుంఠం, హౌసింగ్ డీఈ శ్రీకాంత్, ఏఈ సాయి సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# పాత విధానంలోనే మెడికల్ బోర్డు నిర్వహించాలి

### సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలి

### మైన్స్, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త**

సింగరేణిలో పాత విధానంలో నే మెడికల్ బోర్డును నిర్వహించాలని సింగరేణి కాలరేసి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ సింగరేణి బస్ జాతా కార్యక్రమం లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్స్ మీద నల్ల బ్యాడ్జీలు ధరించి మెడికల్ బోర్డు, మారుపేర్లు, ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్లు, తదితర అంశాలపై గని మేనేజర్ కు పిట్ సెక్రటరీ ఎల్.శంకర్



ఆధ్వర్యంలో బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ మెమో రాండం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బస్ జాతా కార్యక్రమాన్ని విజయవంతం చేసి మార్చి 30న కొత్తగూడెంలో హెడ్ ఆఫీస్ ముట్టడి ధర్నా కార్యక్రమం జరుగుతుందని దాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. సింగరేణిలో కొత్త బొగ్గు బావులు ప్రారంభించాలని, పాత విధానంలో మెడికల్ బోర్డును నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 50 వేల కోట రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణి కార్మికు లకు సొంత ఇంటి పథకాన్ని అమ లు చేయాలని, పెర్క్స పై ఇన్కమ్ టాక్స్ కంపెనీ చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఐపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని కోరారు. మారు పేర్లు, డిస్మిస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, స్ట్రక్చర్ సమావేశాలలో ఒప్పుకు న్న వాటిని అమలు పరచా లని కోరారు. కెటికె1లో జి శ్రీనివాస్, సదయ్య, కెటికె5 లో ఆసిఫ్ పాషా, రాజేందర్, కేటికె6 లో శ్రీనివాస్, గణేష్, కెటికె 8 శంకర్, కృష్ణ, ఓసి 2లో కరిముల్లా, రామచందర్, ఓసి 3 లో నూకల. చంద్రమోళి, మహేందర్ రావుఏరియా వర్క్స్ షాప్ లో శ్రీనివాస్, కొమురయ్య లు కార్యక్రమంలో పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి గని మేనేజర్లకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీకాంత్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ హరీష్ , మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, షిఫ్ట్ ఇంచార్జిలు, అసిస్టెంట్ షిఫ్ట్ ఇంచార్జిలు, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ, కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన అభ్యర్థుల నుండి వివిధ ఆర్థిక సహాయ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంఘం చైర్మన్ ఇందిరా ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అనుసంధానంతో రవాణా రంగం కింద ఈవీ టూ వీలర్ , ఈవీ త్రీ వీలర్ వాహనాలకు, అలాగే వ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 50 ఏళ్ల వరకు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21 నుండి 60 ఏళ్ల లోపు ఉండాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000 మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000 మించకూడదు. సోలార్ పంప్ సెట్ల కోసం కనీసం రెండు ఎకరాల భూమి కలిగి ఉండాలి. ఈవీ ద్విచక్ర వాహనాల కోసం జొమాటో, స్విగ్గీ, రాపిడో వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఉంటుందని, వారు సంబంధిత సర్టిఫికేట్లు సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీసేవ ద్వారా పొందిన కుల , ఆదాయ ధృవీకరణ పత్రాలు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో దివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్లతో ఈ నెల 17నుండి 24 వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాలు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సింగరేణికి రావాల్సిన 50వేల కోట్ల బాకాయిని వెంటనే చెల్లించాలి

### మెడికల్ బోర్డు పాత పద్ధతిలో నిర్వహించాలి

**భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త**

సింగరేణి కీ రావలసిన 50 వేల కోట్ల బకాయిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలనీ, మెడికల్ బోర్డు పాత పద్ధతిలో నిర్వహించాలనీ సేవ్ సింగరేణి కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఏరియాలోని ఎస్ అండ్ పి సి విభాగంలో ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సొప్పరి సాంబయ్య ఆధ్వర్యంలో విభాగ అధికారి మురళీమోహన్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రెటరీ సొప్పరి సాంబయ్య మాట్లాడుతూ.. సింగరేణిలో రాజకీయ జోక్యం తగ్గించి, సింగరేణికి రాష్ట్రప్రభుత్వం నుంచి రావలసిన 50 వేల కోట్లు తక్షణమే చెల్లించాలని, మెడికల్ బోర్డు పాత పద్ధతిలో తక్షణమే నిర్వహించాలనీ, అదేవిధంగా సింగరేణిలో తదితర పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనియెడల వచ్చే నెలలో సింగరేణి కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా అన్ని గనుల మీద డిపార్ట్మెంట్ దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ మెమోరాండం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ నుండి 30 తేదీ వరకు సేవ్ సింగరేణి బస్సు యాత్ర ఏఐటియుసి ఆధ్వర్యంలో గోలేటి నుండి కొత్తగూడెం వరకు సింగరేణి కార్మికులను చైతన్య పరుస్తూ ప్రభుత్వనికి యాజమాన్యానికి కనువిప్పు కలిగే విధంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కమిటీ మెంబర్ తాత కుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీ తాండూరు బాపు, సెక్యూరిటీ గార్డు పాల్గొన్నారు.



# మీ రక్షణ మా బాధ్యత

**-సమాజ శ్రేయస్సు కొరకు కలసి పనిచేద్దాం**

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**మహబూబాబాద్ క్రైమ్,ప్రభాతవార్త:**



సమాజ శ్రేయస్సు కొరకు అందరం కలసి



పనిచేద్దామని, మీ రక్షణ మా బాధ్యత అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విస్తృతసాయి సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని, అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించేందుకు గతంలో సీసీ కెమెరాల సహాయంతో చేదించిన కేసుల పుటేజిలను ప్రదర్శించారు. గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేర నియంత్రణలో కీటకపాత్ర పోషిస్తుందని ప్రతి గ్రామంలో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వాడకంతో యువత భవిష్యత్తు ఏ విధంగా దెబ్బతింటుందో ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. ప్రజలు ముఖ్యంగా ఒటిపిలు, బ్యాంక్ వివరలు ఎవరితోనూ పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, సైబర్ క్రైమ్ పిర్యాదుల కోసం 1930హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు. సమాజంలో మంచి మార్పు తీసుకరావడంలో గ్రామ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని, గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం ముందుండి పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడు ప్రజల భద్రత కోసం కట్టుబడి ఉందని, ప్రజల సహకారం ఉంటేనే సమాజంలో శాంతి భద్రతలు మెరుగుపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు గంద్రాతి మోహన్, తిరుపతిరావు, కృష్ణకిషోర్, సీఐలు, ఎస్సైలు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

## జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతిని సన్మానించిన జిల్లా ఎస్పి

**బయ్యారం,మార్చి17,ప్రభాతవార్త:**



మండలంలోని జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ గ్రామంలో శాంతిభద్రతలపై అవగాహనతో పనిచేస్తూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని భద్రత పరంగా ముందుకు తీసుకెళ్తున్న తీరును అభినందిస్తూ మంగళవారం జిల్లాకేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగ్గుతండా సర్పంచ్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పంచాయతీలలో శాంతి భద్రతలను కాపాడడంలో అవి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్పి తిరుపతిరావు, గార్ల,బయ్యారం సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మానుకోటలో ఉగాది కవిసమ్మేళనం

**మహబూబాబాద్ టౌన్,మార్చి17,ప్రభాతవార్త:**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మున్సిపాలిటి పరిధిలోని బ్యాంకు కాలనీలోని శుభోదయం సాహిత్య,సాంస్కృతిక, సమాజిక సేవా సంస్థ కార్యాలయంలో ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. నేడు మధ్యాహ్నం 3గంటలకు జరిగే ఈ కవి సమ్మేళనానికి కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల న్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతారావు, పాపయ్యలు ఉన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినూత్న నిరసన

**గార్ల,మార్చి17,ప్రభాతవార్త:**



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామిలను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం రెండో రోజు ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో వంటా వార్పు నిర్వహించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆశా వర్కర్‌లకు ఇచ్చిన హామిలు మేరకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాధ భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పారితోషకాలు చెల్లించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. రమాదేవి, ఉమాదేవి, రేణుక, పుష్ప, జ్యోతి, శాంతి, నమ్మి, ఆశా కుమారి, సుజాత, నిరోష పాల్గొన్నారు.

## రైతుభరోసాకై ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి17,ప్రభాతవార్త:**

మండల రైతులు 2025-26 యాసంగి రైతుభరోసా కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి 28లోపు పట్టాదార్ పాస్‌పుస్తకాలు వచ్చి డిజిటల్ సంతకాలు పూర్తి అయిన రైతులు చివరి తేది ఈ నెల 25లోపు ధరఖాస్తు చేసుకోవాలని, గతంలో పాస్‌బుక్ వచ్చి ధరఖాస్తు చేసుకొని వారు కూడా ప్రస్తుతం చేసుకోవచ్చని, సూచి ంచారు. రైతుభరోసాకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, రైతుభరోసా ధరఖాస్తు ఫారంతో మీ వ్యవసాయ విస్తరణ అధికారిని కలసి ధరకాస్తు చేసుకోవాలని ఏవో సూచించారు.

## ఎడ్లబండ్ల ప్రభలతో ప్రారంభమైన కొండలమ్మ జాతర

**గార్ల,మార్చి17,ప్రభాతవార్త:**



గార్ల మండలంలోని పినిరెడ్డిగూడెంలో ఎడ్ల బండ్ల ప్రభలతో కొండలమ్మ తల్లి జాతర ఘనంగా ప్రారంభమైంది. కొండలమ్మ తల్లి అమ్మవారికి మంగళవారం భక్తిశ్రద్ధలతో పూర్ణకుంభాలతో దీపారాధన జరిపించి సాయంత్రం ఎడ్లబండ్ల ప్రభలతో మొక్కులు చెల్లింపు కోసం సమీప గ్రామం పినిరెడ్డిగూడెం నుండి బయలుదేరిన ఎడ్లబండ్ల ప్రభలను సర్పంచ్ కేలోత్ వీరన్న, ఉపసర్పంచ్ బూర్ల కొండలరావు, ఆలయ కమిటీ చైర్మన్ బూర్ల మల్లేశంగౌడ్‌లు ప్రారంభించారు. ఈ జాతరలో భాగంగా మొదటి రోజు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి నూతన పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు, గంధం సమర్పించి పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సమక్షంలో పూర్ణకుంభాలతో దీపారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూర్ల మల్లేశం, సభ్యులు మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎడ్లబండ్ల ప్రదర్శ నలు చేసి అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకోవడం గత 50ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తులు కోరిన కొర్కెలు తీరుతుండడంతో చల్లని తల్లికి ఏటా భక్తుల రద్దీ పొటేత్తుతుందని, అమ్మవారిని నమ్ముకున్న భక్తులకు ఆ చల్లని తల్లి చూపులతో ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉద్యోగ రిత్య స్థిరపడినా ఉగాది పర్వదినాన అమ్మవారిని దర్శించుకోవడం కోసం తరలిరావడం గొప్ప విశేషంగా చెప్పు కుంటారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## కూసం రాజమోళి గారికి బీజేపీ నాయకుల నివాళి

**గీసుగొండ ప్రభాతవార్త.**

గీసుగొండ మండలంలోనిగంగాదేవిపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఆదర్శ మూర్తి మాజీ సర్పంచ్ కూసం రాజమోళి గారి మరణం తీరని లోటని బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజమోళి మరణవార్త తెలిసిన వెంటనే ప్రేమేందర్ రెడ్డి వారినివాసానికి చేరుకుని, రాజమోళి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం రాజమోళి చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గటికొప్పుల రాంబాబు,బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, రాధారపు శివకుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో మంచినీటి సమస్యలకు చెక్

**బయ్యారం,మార్చి17,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీవాసులు కొంతకాలంగా ఎదుర్కొంటున్న మంచినీటి ఇబ్బందులను గమనించిన సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ వెంటనే స్పందించి బోర్‌వెల్‌కు కొత్త మోటారు ఏర్పాటు చేసి గ్రామస్థుల నీటి సమస్యలకు చెక్ పెట్టారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పలు కాలనీల్లో నీటి సమస్యలను పరిష్కరిస్తూ అందరికి అండగా నిలుస్తున్న సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌ను పలువురు సర్పంచ్‌లకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడు నాగమ్మ, బోర్‌వెల్ మోటారు స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి

**బయ్యారం,మార్చి17,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరిసిస్తూ ఢిల్లీలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు ఢిల్లీలోని ఇండియా యూఎస్ ట్రెడ్ డీల్, దేశంలోని రైతుల హక్కులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టారు. ఈ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో ఇల్లందు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్, కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావడానికి యువజన కాంగ్రెస్ ప్రయత్నించింది.

## జీతాలు పెంచమంటే అరెస్టులాఅక్రమ అరెస్టులను ఖండించండి

### బొట్ల చక్రపాణి పిలుపు

మార్చి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని జీతాలు పెంపదల చేయాలని అందుకోసం తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమంకు వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తుగా అర్ధరాత్రి నుండి అరెస్టులు చేసి



కమలాపూర్ అయినవోలు పరకాల ఆత్మకూర్ స్టేషన్లో పెట్టడం సిగ్గు చేటని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి ఒక్క ప్రకటన లో అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు 7వ గ్యారెంటీ ప్రజాస్వామ్యం, నిరసన తెలియజేసే హక్కు ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఈరోజు ఇంద్ర పార్క్ దగ్గర ధర్నాకు వెళ్తా ఉంటే ధర్నా చేయనీయకుండా అరెస్టులు చేయడం అనేది అత్యంత ఏమైనా చర్యా అని అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యము ఇతర పనులు చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనల్లేకుండా మల్టీ పర్పస్ పేరుతోటి ప్రాణాలు కోల్పోతా ఉంటే ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్లో కనీస వేతనాలు ప్రతినెల 5వ తారీఖున జీతాలు వచ్చేలాగా అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఔదార్యం చాటిన వరంగల్ 2 డిపో ఉద్యోగస్తులు

### చనిపోయిన కండక్టర్ కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సహాయంతో చేయూత

మార్చి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఇటీవల ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెంది ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో రోడ్డున పడటం తో విషయాన్ని తెలుసుకుని వరంగల్2 డిపో ఉద్యోగులు, అధికారులు దయార్థ హృదయులై 83 మంది స్పందించి 40 వేల రూపాయలు అట్టి కుటుంబానికి వరంగల్ 2 డిపో డిపో మేనేజర్ ఎం రవిచందర్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జె. భవాని, సీఐ జనరల్ శ్యామ్, డిపో సీనియర్ నాయకులు వీసీ కుమార్, ఎన్. అబ్బయ్య, సీహెచ్. మమత మరియు ముత్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు వరంగల్2 డిపో ఉద్యోగస్తులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 17

ఈరోజు ఉదయం 10 గంటలకు, రైతు నేస్తం కార్యక్రమం, హైదరాబాదులో, వ్యవసాయ శాఖ మాత్యులు, తుమ్మల నాగేశ్వరరావు విలీవినీ(నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్), జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రాజెక్టులో భాగంగా, ఇదివరకే ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం వర్చువల్గా, వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన.పెరికైడ్ రైతు వేదికలో కాట్రపల్లి విలీవినీ క్లస్టర్ యూనిట్కు సంబంధించిన లబ్ధిదారులు తిలకించడం జరిగింది. తదనంతరం మండల వ్యవసాయ అధికారి, రాయపర్తి ఇదివరకే ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్ లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పద్ధతులకు చెందిన అంశాల సమాచారం మొదలగునవి ఉన్నవి. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ఏఈఓ రాజేష్,క్రాంతికుమార్,సాయి మనస్విని , రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ధార్మిక సెల్ కన్వీనర్ గా అన్నావజ్జుల రెండవసారి బాధ్యతలు అప్పజెప్పిన భాజపా పార్టీ

నర్సింహులపేట,మార్చి17 ప్రభాతవార్త

తెలంగాణ భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ కన్వీనర్ గా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన అన్నావజ్జుల సూర్య ప్రకాష్,కో కన్వీనర్ గా నిరంజన్ దేశాయ్



ఎంపికయ్యారు.పార్టీ కొరకు ఆయన అందించిన సేవలకు గాను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు రెండవ సారి ధార్మిక సెల్ కన్వీనర్ గా ఎంపిక చేయడం పట్ల భాజపా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అన్నావజ్జుల సూర్య ప్రకాష్ మాటాడుతూ.. ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పదవుల కోసమే కాకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల భూముల పరిరక్షణతో పాటు ఆక్రమణల నివారణకు కృషి చేస్తానని అన్నారు.సూర్య ప్రకాష్ ను ఎంపిక చేయడం పట్ల మహబూబాబాద్ జిల్లా బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి దామెర మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన

దామెర మండలం, మార్చి 17,ప్రభాత వార్త

బిజెపి దామెర మండల శాఖ అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఇగ సహించదు తెలంగాణ సేవ్ తెలంగాణ పోరు బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన తెలియజేస్తూ దామెర ఎం ర్ ఒ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు పెంపు కావడం లేదని, రైతులకు రైతు భరోసా సమయానికి అందకపోవడం, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు అందకపోవడం, పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు కావడం లేదని, భూ సమస్యల పరిష్కారం కావడం



లేదని, గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులకు రైతు భరోసా సమయానికి అందించాలని, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు అందించాలని, పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని, భూ సమస్యల పరిష్కారం చేయాలని, గ్రామాల్లో ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పవుడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, వార్డ్ మెంబర్ వేల్పుల ప్రశాంత్, నాయకులు గువ్వ సాంబయ్య, కన్నె కొమురయ్య, పున్నం వేణు, చందు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్

నెల్లికుదురు, మార్చ్ 17, పాత వార్త

ప్రకృతి వ్యవసాయం కు ఎంపిక చేయబడిన రైతులకు ఆలేరు రైతు వేదిక భవనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నట్లు ఆలేరు క్లస్టర్ ఏఈఓ బెజవాడ మణికంత తెలిపారు. ఈ



సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మండలం లోని ఆలేరు రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి బెజవాడ మణికంత ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం కు ఎంపిక కాబడిన 125 మంది వావిలాల రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రైతాంగానికి దిశా నిర్దేశం చేశారు. రైతులు యూరియా వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపించాలని తెలిపారు. వావిలాల గ్రామంలో ఎంపిక కాబడిన రైతులకు కిట్స్ అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నెల్లికుదురు,మార్చి 17,ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎంపి యుపిఎస్ బ్రాహ్మణకొత్తపల్లి పాఠశాలలో మంగళవారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల తితిశిది చైర్మన్ శ్రీమతి తాళ్ల సునీత ముఖ్య అతిథిగా పాల్గొని, సమాజంలో ఉపాధ్యాయులది ఒక ప్రత్యేక స్థానమని సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఆమె మాట్లాడుతూ, మంచి గురువు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి అని అటువంటి గురుతర వృత్తి యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవడమే నేటి కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమని ఆమె తెలిపారు.ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేష్ మామిడాల మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,బాధ్యత, సహకారభావం,వృత్తిపట్ల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు స్వయం పరిపాలన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, పిల్లలకు ఇటువంటి ఉన్నత విలువలు నేర్పడంలోగానీ ప్రేరణఅందించడంలోగానీ పాఠశాలను మించిన వేదిక మరొకటి లేదని ఈ కార్యక్రమం రుజువు చేస్తుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో 6,7 తరగతులకు చెందిన 16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఇందులో బీఈ గా చక్రధర్,మండల విద్యా శాఖ అధికారిగా రీతిక,జిల్లా విద్యా అధికారిగా రహమాన్ పాషా లు తమ పాత్రలను సమర్థంగా నిర్వహించి అందరి ప్రశంసలు పొందారు.కార్యక్రమం ముగింపులో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమ నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీ సాయి ప్రసాద్, అశోక్, యాకుబ్ రెడ్డి, అనిల్, సంపత్ లు బాధ్యతలు నిర్వహించారు.






## వసతి గృహాన్ని సందర్శించిన డిటిడిఓ

గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)

గూడూరులోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దేశిరామ్ నాయక్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగావసతి



గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో మాట్లాడారు. అందుతున్న సౌకర్యాలు, విద్యా బోధనలు, ఆహార పదార్థాలు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, విద్యార్థినీల హాజరు శాతం పక్కాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక తరగతులు, నూతన టెక్నాలజీ వినియోగించి ప్రతి సబ్జెక్టు పై మెళుకువలు నేర్పి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.హాజరు పట్టిక, స్టాక్ రిజిస్టర్, ఇండెంట్ రిజిస్టర్, లను తనిఖీ చేశారు. హెల్త్, ఎడ్యుకేషన్, సానిటేషన్ , న్యూట్రిషన్లపై పిల్లలకు అవగాహన కల్పించాలని దేశీ రామ్ నాయక్, ఉపాధ్యాయులకు సూచించారు.

## ఆదర్శ సమాజ నిర్మాణమే ఆ దంపతుల ఆశయం

ప్రభాత వార్తా సుబేదారి:

రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, రాష్ట్ర అవార్డు గ్రహీత వెలిదండి సుమలతల 40వ వివాహ వార్షికోత్సవ వేడుకలు (ఐ ఎం ఎఫ్ ఎ) ఇగ్నైటెడ్ మైండ్స్ ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ కాలనీ అభినిలయంలో సోమవారం నాడు రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వేణు, సుమలతలు ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలందిస్తూ, ఆదర్శ సమాజ నిర్మాణానికి కృషి చేస్తూ ఆదర్శ దంపతులుగా నిలిచారన్నారు. వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డులు రివార్డులు అందుకోవడమే కాకుండా వారు పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడుతూ వారికి పలు అంశాలలో శిక్షణ ఇచ్చి అనేక పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించి విద్యార్థులను కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలిచేలా చేయడమే కాక పాఠశాలల అభివృద్ధికి కూడా కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యత నిర్మూలనకు, బాల్యవివాహాల నిరోధానికి, మహిళా సాధికారతకు, వినియోగదారుల చైతన్యానికి, పర్యావరణ పరిరక్షణకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మేడ్ ఫర్ ఈచ్ అదర్ లాగ ఇద్దరూ సైన్స్ ఉపాధ్యాయులు కావడంతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపుదలకుగాను పనిచేసిన ప్రతి పాఠశాలలో సైన్స్ క్లబ్ లను ఏర్పాటు చేసి అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజంలో నెలకొని ఉన్న మూఢవారాలు, మూఢనమ్మకాల పట్ల ప్రజలను చైతన్య పరుస్తూ శాస్త్రీయ సమాజం నిర్మాణానికి కృషి చేస్తున్నారంటూ వేణు, సుమలత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంగళమురళి, కెబి ధర్మ ప్రకాష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, మనోజ్ కుమార్, మోహన్ రావు, కిరణ్, సురేష్, సంపత్ మహేష్, సందీప్, అశోక్, నరసింహారావు, సతీష్, సరళ కుమారి, నిర్మల, అనుపమ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గూడు చెదిరే.. గుండె పగిలే..

## అధికారుల నిర్లక్ష్యం పేద లబ్ధిదారులకు శాపం

### ఒకరి కష్టం.. మరొకరి బిల్లు చెల్లింపు

కొత్తగూడ మార్చి17 (ప్రభాతవార్త :

అధికారుల పొరపాటో లేక నిర్లక్ష్యమో తెలియదు కానీ, ఇద్దరు పేద లబ్ధిదారులు ఇప్పుడు ఇటు ఇల్లు లేక, అటు బిల్లు రాక రోడ్డున పడ్డ సంఘటన మండలం కర్ణగండి గ్రామానికి చెందిన గట్టి సమ్మక్క అనే మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు అధికారులు పత్రాలు అందజేశారు. దీంతో ఆమె ఎంతో ఆశతో తాను ఉంటున్న పూరి గుడిసెను తొలగించి, అప్పులు చేసి మరీ బేస్మెంట్ లెవల్ వరకు పనులు పూర్తి చేసింది. తీరా బిల్లు పడే సమయానికి అధికారుల మాయాజాలం



బయటపడింది. కర్ణగండి సమ్మక్క కష్టపడి బేస్మెంట్ కడితే, ఆ బిల్లు సొమ్ము ముప్పిడి గ్రామానికి చెందిన మరో గట్టి సమ్మక్క ఖాతాలో 1 లక్ష రూపాయలు జమ అయింది. కర్ణగండి సమ్మక్క అధికారి వద్దకు వెళ్లి అడగగా ముప్పిడి సమ్మక్క అకౌంట్లో!!!డబ్బులు అయ్యాయి అని తెలిపారు.తన కూలి డబ్బుల కోసం మేస్త్రి ముప్పిడి గ్రామ సమ్మక్కను సంప్రదించగా, ఆమె ఖాతాలో రూ.1 లక్ష జమ అయిందని తెలిపారు!!!. అందులో నుండి రూ.50 వేలు డబ్బును డ్రా కూడా చేశారు. విషయం బయటపడటంతో అప్రమత్తమైన అధికారులు, లబ్ధిదారుల నుండి ఆ నగదును రికవరీ చేసి ప్రభుత్వానికి తిరిగి పంపారు.ఇప్పుడు ఆ ఇద్దరు సమ్మక్కలకు ఇళ్ల మంజూరు కాలేదని, రెండో విడతలో చూస్తామని అధికారులు చేతులెత్తేయడం గమనార్హం. ఇంటి పని మొదలుపెట్టినప్పటి నుండి ప్రతి దశలోనూ ఫోటోలు తీసి, జియో ట్యాగింగ్ చేసే నిబంధన ఉన్నప్పటికీ, ఒకరి బిల్లు మరొకరికి ఎలా వెళ్ళిందనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. అధికారుల డేటా ఎంట్రీ లోపమా? లేక ఉద్దేశపూర్వక తప్పిదమా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సొంత ఇంటి కల కోసం ఉన్న గుడిసెను పడగొట్టుకున్న కర్ణగండి సమ్మక్క ఇప్పుడు ఆకాశమే నీడగా బతుకుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆ పసిగుండె చప్పుడు ఆగిపోకూడదని దాతృత్వం చాటుకున్న పోలీస్ అధికారి

కొత్తగూడ మార్చి 17 (ప్రభాత వార్త :

చట్టాన్ని రక్షించడమే కాదు.. ప్రాణాన్ని నిలబెట్టడం కూడా



తన బాధ్యతే అనుకున్నారు, ఆ పోలీస్ అధికారి. మండలంలోని బూర్గ గుంపుకు చెందిన మల్లెల మహేష్, అశ్విని దంపతుల మూడు నెలల పసిపాప, ప్రస్తుతం ఊపిరితిత్తుల వ్యాధితో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతోంది. పేదరికంలో ఉన్న ఆ తల్లిదండ్రుల కన్నీరు చూసి కొత్తగూడ ఎస్ఐ రాజకుమార్ చలించిపోయారు. తన వంతు సాయంగా తక్షణమే రూ.4 వేలు రూపాయలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఒక చిన్నారి ఊపిరి ఆగిపోకూడదని ఆయన చూపిన ఈ ఉదారత, ఖాకీ దుస్తుల వెనుక ఉన్న నిఖార్సైన మనిషి అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చలో హైదరాబాద్‌కు వెళ్తున్న పంచాయితీ సిబ్బంది ముందస్తు అరెస్ట్

కొత్తగూడ మార్చి17(ప్రభాతవార్త :

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బందిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనలో పాల్గొనేందుకు సిద్ధమైన పలువురు నాయకులను, సిబ్బందిని తెల్లవారుజామునే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే హైదరాబాద్ వెళ్తున్నామని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.అరెస్టయిన వారిలో పంచాయతీ సిబ్బంది. బాల శంకర్, గూడెల్లి రవి,ఏరా రామచంద్ర, బొక్క ప్రశాంత్,మిడత పెళ్లి రజిత, వెంకటేష్ లు ఉన్నారు.



## 22న పోచమ్మ గుడి వార్షికోత్సవం

గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)

ఈనెల 22న గూడూరులోని బద్దీ పోచమ్మ తల్లి గుడి పంచమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక సనాతన శివాలయానికి అనుబంధంగా బద్దీ పోచమ్మ తల్లి గుడి నిర్మించి ఈ సంవత్సరానికి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యి ఐదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేడుకలో భాగంగా ఆరోజు ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని, ఆ తర్వాత అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గుడిలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మొదటి సంవత్సరం బోనాలు సమర్పించిన భక్తులందరూ పెద్దెత్తున ఈసారి కూడా బోనాలతో తరలిరావాలని నిర్వాహకులు కోరారు. వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)

కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు అందుకొని ఈ సంవత్సరం యాసంగి సాగు చేసిన రైతులు రైతు భరోసా పథకం కింద లబ్ది పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ కోరారు. కొత్తగా పట్టా పాస్ బుక్ పొంది, గత నెల 28 వరకు డిజిటల్ సంతకం పూర్తిచేసుకుని ఉన్న రైతులు, అదేవిధంగా ఇంతకుముందే పట్టాదారు పాసుపుస్తకం ఉండి కూడా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోకుండా ఉన్నవారు, బ్యాంకు ఖాతాలు మార్చుకున్న వారు ఇప్పుడు దరఖాస్తులు చేసుకోవాలని, అందుకొరకు సంబంధిత ఏ ఈ ఓ లను కలిసి, భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రైతుభరోసా అప్లికేషన్ ఫామ్ అందజేయాలని మండల వ్యవసాయాధికారి రైతులకు విజ్ఞప్తి చేశారు.

## హుస్సేన్ నాయక్ కు పితృవియోగం

గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పితృ వియోగానికి గురయ్యారు. వారి తండ్రి లచ్చు నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో



చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. కాగా ఆయన మృతదేహాన్ని మండలంలోని మచ్చర్ల శివారు తార్య తండాలోని అతని స్వగృహానికి తరలించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలకు చెందిన జిల్లా, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిజెపి శ్రేణులు, అభిమానులు, బంధుమిత్రులు పెద్దెత్తున తరలివచ్చి లచ్చు నాయక్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. హుస్సేన్ నాయక్, మోదిన్ నాయక్ సోదరులను పరామర్శించారు. కాగా మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి వార్డు, ఏఎంసి, ఐసీయు, జనరల్ వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు, ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంలో నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రత్యేకంగా చిన్నపిల్లలు,



డయాలసిస్ పెషంట్స్ తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్, కావాల్సిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు కచ్చితంగా సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన సమయాల్లో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిషేధానికి సంబంధించి అమల్లో ఉన్న చట్టాల ప్రకారం, ర్యాగింగ్ ఒక శిక్షార్హ నేరమని, దీనికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొంటూ, పరస్పర గౌరవం, సహకారం మరియు స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు.అలాగే, ర్యాగింగ్ కారణంగా విద్యార్థులు మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతారని తెలిపారు. అందువల్ల కాలేజీ ప్రాంగణంలో సురక్షి తమైన, ప్రశాంతమైన విద్యా వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఇంకా, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే లేదా అలాంటి ఘటనలు గమనించినా వెంటనే కాలేజీ యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైతే యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ నంబర్ 18001805522 లేదా డయల్ 100 వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. కే. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కే. రాజేష్ (అడ్మినిస్ట్రేషన్), వైస్ ప్రిన్సిపాల్ డా. బి. శ్రీధర్ రావు (అకాడమిక్), అధ్యాపకులు, పోలీస్ అధికారులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ వర్కింగ్ చైర్మన్ ల ఎన్నికలు ఏకగ్రీవం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ డి.బిక్షపతిని వర్కింగ్ చైర్మన్ గా, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిపదవి కాలము రెండు సంవత్సరాలు కొనసాగుతుంది. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారులుగా గత ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ పి కరుణాకర్ రావు, డాక్టర్ వి.రాజశేఖర్, డాక్టర్ తిరునగరి శేషు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ హరికుమార్, డాక్టర్ ఓ. మాధవి వ్యవహరించారు.




## మానవ మేధస్సుకు మించినది లేదు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :**

కేయు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి మానవ మేధస్సుకు మించినది మరేదీ లేదని" పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ జియాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన, విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్త్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, నేచురల్ సైన్సెస్ సమాజ అభివృద్ధికి మూడు ప్రధాన స్థంభాలని పేర్కొన్నారు. ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి రెండురోజుల జాతీయ సదస్సుపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఆచార్య ఎం.ప్రశాంత్, ఆచార్య కే.నరేందర్ రెడ్డి, ఎన్ఐటీ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.పాండురంగ రావు, డీన్ ఆచార్య జి. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ విద్యా కళాశాలలో బోధన అభ్యసన మేళా

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :**

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక యుగంలో బోధనా పద్ధతులను కూడా సమయానుకూలంగా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కేయు విద్యా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన "బోధనఅభ్యసన మేళా"లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ గత బోధన పద్ధతులతో పోల్చితే నేటి సాంకేతిక పరిజ్ఞానం బోధనలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ, నేటి చాత్రోపాధ్యాయులే రేపటి ఉపాధ్యాయులుగా మారి సమాజానికి ఉపయోగకరమైన విద్యను అందించే బాధ్యత వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావిభాగం డీన్ ఆచార్య నీలం రామనాథ్ కిషన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆచార్య లింగమూర్తికి శ్రద్ధాంజలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి, విశ్రాంత అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య లింగమూర్తి అకస్మిక మరణానికి సంతాపంగా మంగళవారం విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి సమక్షంలో జరిగింది. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆచార్య లింగమూర్తి జీవిత విశేషాలను చదివి వినిపించారు. అనంతరం సభలో పాల్గొన్న బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు రెండు నిమిషాల మోనం పాటించి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేయూ జిమ్నాస్టిక్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల జిమ్నాస్టిక్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చండీగఢ్ రాష్ట్రంలోని పంజాబ్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ బయోటెక్నాలజీ పరీక్ష వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :**

ఈనెల 18వ తేదీ (బుధవారం) నిర్వహించాల్సిన కాకతీయ యూనివర్సిటీ ఎంఎస్సీ (5ఇయర్స్) ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ పరీక్షను వాయిదా వేసి, ఏప్రిల్ 4వ తేదీ (శనివారం) కు మార్చినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా అన్ని పరీక్షలు యథావిధిగా, నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు.

## వ్యాపార సముదాయాలు పై సివిల్ సప్లై మెరుపు దాడులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ బేకరీలు మరియు చికెన్ సెంటర్లపై సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 6 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం (సీజ్) చేసుకున్నారు.అలాగే, ఎవరూ అక్రమ నిల్వలు మరియు అక్రమ అమ్మకాలు చేయరాదని సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ...గృహ వినియోగానికి కేటాయించిన సిలిండర్లను వాణిజ్య వంటలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి నష్టం కలగడమే కాకుండా, అర్హులైన గృహ వినియోగదారులకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు.అందువల్ల, ఎవరూ గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించరాదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ వినియోగం ఎవరైనా చేస్తూ పట్టుబడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిత్యావసరాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.అదేవిధంగా, అన్ని వ్యాపార సంస్థలు ప్రభుత్వ నిబంధనలు మరియు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.

## విద్యుత్ వినియోగదారులకు సర్వీస్ లైన్ ఛార్జీలు

### విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్

**భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులకు కొత్త సర్వీసుల కొరకు సరళమైన సర్వీస్ లైన్ ఛార్జీల విధానం అమలు చేస్తున్నట్లు భూపాలపల్లి సర్కిల్ ఎస్ఈ మల్హూర్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి జారీ చేసిన రెగ్యులేషన్ నం. 1 ఆఫ్ 2026 ప్రకారం, విద్యుత్ వినియోగదారులకు మరింత సులభతరం, పారదర్శకత కలిగించే విధంగా కొత్త సర్వీసుల కొరకు సర్వీస్ లైన్ ఛార్జీల విధానాన్ని అమలులోకి తీసుకువచ్చామని భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి మల్హూరు తెలిపారు. కొత్త ఎల్ టి కనెక్షన్లు మరియు అదనపు లోడ్ కోసం సర్వీస్ లైన్ ఛార్జీలను సరళంగా, ఏకరీతిగా నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. లోడ్ ఆధారంగా మాత్రమే ఛార్జీలు విధించడం జరుగుతుందని, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన అవసరం లేకుండా త్వరితగతిన కొత్త సర్వీసులు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విధానం మొత్తం టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులు విద్యుత్ కనెక్షన్‌ను వేగంగా పొందగలరని, ముందుగా ఎంత ఛార్జీ చెల్లించాలో స్పష్టత ఉంటుందని చెప్పారు. అనవసర ఆలస్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు.

**కొత్త ఛార్జీల ముఖ్యాంశాలు**

20 కిలోవాట్ వరకు: డెవలప్‌మెంట్ ఛార్జీలు + సర్వీస్ లైన్ ఛార్జీలు వర్తింపు20 కిలోవాట్ పైగా: కేవలం సర్వీస్ లైన్ ఛార్జీలు మాత్రమే (డెవలప్‌మెంట్ ఛార్జీలు లేవు)

**కేటగిరీ వారీగా ఛార్జీలు**

గృహ వినియోగదారులు (లిగి)1 కిలోవాట్ వరకు: ..5001-5 కిలోవాట్: ..500 + ప్రతి కిలోవాట్‌కు ..6005-20 కిలోవాట్: ..2900 + ప్రతి కిలోవాట్‌కు ..150020 కిలోవాట్ పైగా: ప్రతి కిలోవాట్‌కు ..10,000 కమర్షియల్ కేటగిరీ1 కిలోవాట్ వరకు: ..10001-5 కిలోవాట్: ..1000 + ప్రతి కిలోవాట్‌కు ..120020 కిలోవాట్ పైగా: ప్రతి కిలోవాట్‌కు ..10,000ఇతర కేటగిరీలకు కూడా లోడ్ ఆధారంగా ఛార్జీలు పెరుగుదల ఉంటుందని తెలిపారు.

**ప్రత్యేక అంశాలు**

అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మల్టీ స్టోరీ భవనాలకు మొత్తం కాంట్రాక్ట్ లోడ్ ఆధారంగా ఛార్జీలు విధింపుట్రాన్స్‌ఫార్మర్ ఖర్చు వినియోగదారుడిపై భారం ఉండదుట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు బాధ్యత విద్యుత్ సంస్థదే

**రైతులకు లాభం**

వ్యవసాయ వినియోగదారులకు ఈ విధానం మరింత ప్రయోజనకరంగా ఉండి, 1 కిలోవాట్‌కు కేవలం ..1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కొత్త విధానం ద్వారా విద్యుత్ కనెక్షన్ పొందడం మరింత సులభం, వేగవంతం మరియు పారదర్శకంగా మారిందని, వినియోగదారుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని సూపరింటెండింగ్ ఇంజనీర్ మల్హూర్ వివరించారు.

## గన్‌మెన్ బాలకృష్ణ కుటుంబానికి సీఐ మల్లేష్ పరామర్శ

**చిట్యాల, మార్చి 17 ప్రభాతవార్త :**

చిట్యాల సీఐ కార్యాలయంలో గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ మామ కూచన జనార్దన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు మంగళవారం చిట్యాల సీఐ మల్లేష్ బాధిత కుటుంబాన్ని స్వయంగా కలిసి పరామర్శించారు. మరణించిన జనార్దన్ గ చిత్రపటానికి సీఐ మల్లేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి క్వార్టర్స్ లో చెట్టు నరికివేత

**భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త**



చెట్లను మనము కాపాడితే అవి మనలను కాపాడుతాయి, చెట్లు ప్రగతికి మెట్లు, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..... అంటూ సింగరేణి సంస్థ ఓవైపు విస్తృత ప్రచారం చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలను ఇందుకోసం ఖర్చు చేస్తున్నది. కొంతమంది మాత్రం తన వంతు బాధ్యతగా మొక్కను నాటడంతో పాటు వాటిని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, అందుకు విరుద్ధంగా పెరిగిన చెట్లును ఎటువంటి అనుమతి లేకుండా నరికి వేయడం భూపాలపల్లి ఏరియాలో వివాదాస్పదంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ హరితహారం లో భాగంగా సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న గనులు పరిసర ప్రాంతాలు, కార్మికులు నివసించే కాలనీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియాలో పలు ప్రదేశాల్లో మొక్కలను నాటడం జరిగింది. ఇందులో భాగంగా సుభాష్ కాలనీ సమీపంలోని మిలీనియం క్వార్టర్స్ లో మొక్కలను నాటారు. కాగా బ్లాక్ నెంబర్ 15 లో గత కొన్ని సంవత్సరాల క్రితం నాటిన వేప చెట్టును అదే బ్లాక్ లో ఉంటున్న సింగరేణి కార్మికుడు ఎటువంటి అనుమతి లేకుండా నరికి వేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదే బ్లాకు చెందిన కొంతమంది చెట్టు నరికివేతపై అభ్యంతరం చెప్పగా తప్పులు కప్పు పుచ్చుకునే మార్గంలో అనుమతి తీసుకునే చెట్టు నరికినట్లు బుకాయి స్తున్నారు. బ్లాక్ లోని ఇతర కార్మికుల నుండి వ్యతిరేకత రావడంతో చెట్టును నరికిన సదరు కార్మికుడు ఓ అధికారి దగ్గరకు వెళ్లి తనను కాపాడాలని ఆశ్రయించడంతో సంబంధిత అధికారి అభయమించినట్లు తెలుస్తోంది. ఈ విషయమై సింగరేణి ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ ను వివరణ కోరగా చెట్టు నరికి వేసిన ప్రదేశాన్ని తాను స్వయంగా పరిశీలించడం జరిగిందని సింగరేణి సంస్థ హరితహారం లో భాగంగా పెట్టిన చెట్టును నరికి వేసినట్లు గుర్తించామన్నారు. ఈ విషయంలో విచారణ జరిపి చెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## గ్యాస్ సరఫరాలో పారదర్శకతకు ప్రాధాన్యం..

### రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా పారదర్శకంగా, నిరంతరంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లిలోని హెచ్‌పీ గ్యాస్, సింగరేణి కాలరీస్‌కు చెందిన గ్యాస్ ఏజెన్సీలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, గ్యాస్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన వినియోగదారులకు సమయానికి గ్యాస్ సరఫరా అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పాటించాలని సూచిస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఎల్పీజీ డీలర్లు వినియోగదారుల బుకింగ్ సీక్వెన్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ గ్యాస్ రీఫిల్స్‌ను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమాన్ని అతిక్రమించకూడదని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ కొరత ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మి కొందరు వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా తనిఖీలో భాగంగా రోజువారీ బుకింగ్స్, డెలివరీస్, రీఫిల్ గ్యాస్ సరఫరా విధానాన్ని సమీక్షి ంచారు. అదేవిధంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు, బుకింగ్స్, ఆయిల్ కంపెనీల నుంచి రావాల్సిన సరఫరాపై పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన ఎన్ఫోర్స్‌మెంట్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ రోజువారీ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ సరఫరా వ్యవస్థను సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీఎస్ టీం జాయింట్ ఆపరేషన్‌లో నిషేధిత గంజాయి పట్టివేత

### ముగ్గురు నిందితుల అరెస్ట్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీసీఎస్ టీం మరియు భూపాలపల్లి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో భూపాలపల్లి బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 1 కిలో 500 గ్రాముల నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.75,000/గా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా మూడు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వ్యక్తులు మహమ్మద్ పర్వేజ్, దిండి సాయి తిరుమల్, కుర్రి చరణ్ లని తెలిపారు. ఇద్దరు నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. మూడో వ్యక్తి మైనర్ అయిన కుర్రి చరణ్‌ను జువెనైల్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. నిషేధిత మాదకద్రవ్యాల విక్రయం లేదా రవాణా గురించి ఎవరైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 8712658111 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు సమాచారమివ్వాలని కోరారు.

## ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం మానుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

బాధ్యత లేని, చేతకాని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను చంద్రబాబుకు తాకట్టు పెట్టారని బీఆర్ఎస్ శాసన సభాపక్ష ఉపనేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యల పట్ల కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడును విమర్శించడం హరీశ్ రావుకు తగదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అసత్య ప్రచారాలకు పాల్పడితే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని హరీష్ రావును హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఎండి రఫియోద్దీన్, కొక్కుల మహదేవ్, నరహరి, బాదాం మోహన్, తెలుగు మహిళా నాయకురాలు దివ్య, జ్యోతి, శాంత, రాణి, లక్ష్మీ ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా మారిన సర్పంచ్

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత మొద్దుల గూడెం అంగన్వాడీ కేంద్రం లో టీచర్ గా మారారు. వివరాల్లోకి వెళితే మంగళ వారం సర్పంచ్ భూక్య సుమలత ముద్దుల గూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న విధానం పిల్లలకు పోషకాహారం హాజరవుతున్న విద్యార్థులు సంఖ్య హాజరు వంట చేస్తున్న విధానాన్ని ఆయాను టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో ముచ్చటించి అంగన్వాడి విద్యార్థులకు ఓనమాలను బోధించారు అదేవిధంగా అంగనవాడి ఆయాకు అంగన్వాడి టీచర్ కు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు ప్రభుత్వం అందించే పోషకాహారంతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు బాలింతలకు కౌమార బాలికలకు చేరాలని అన్నారు. విద్యార్థుల ప్రగతి బాగుందని టీచర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తుడుసు కుమార్ ,తండా రవి , కొండయ్య, రతన్ , లక్ష్మీనారాయణ ,దార్ల శీను తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా వెళ్లాలి... క్షేమంగా రావాలి

**ఎర్రయ్య సెకండ్ ఎస్.ఐ.పసర పోలీస్ స్టేషన్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యువత మరియు విద్యార్థులు మత్తు పానీయాలకు బానిస కావొద్దు మనము ఇంటి నుంచి ప్రయాణించింది మొదలు ఇంటికి చేరేవరకు క్షేమంగా వెళ్లి క్షేమంగా రావాలని, పసర పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ ఐ ఎర్రయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఎరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సంత సందర్భంగా వచ్చిన ప్రజానీకానికి ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలను హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. డ్రైవింగ్ చిన్న పల్లలను ప్రోత్సహించవద్దని, ప్రమాదాలు జరిగితే ఇరువురు నష్టపోతారని, పలు ఉదాహరణలతో ప్రజలకు వివరించారు. ఈ విధంగా మన కుటుంబంలోని యువత గాని విద్యార్థులు కానీ మద్యం మత్తు పానీయాల బారిన పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వీలైనంతవరకు పోలీసు శాఖ ఆధ్వర్యం లో అవగాహన కల్పిస్తున్నామని, విస్తరించకుండా శక్తి వంచన లేకుండా అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామని, లో భాగంగా మీరు కూడా భాగ స్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కాంతారావు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీపతి, కానిస్టేబుల్ శ్రీను, పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

ఆత్మ చైర్మన్ కర్ల అరు



**ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 17;** వ్యవసాయ రంగ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆత్మ చైర్మన్ కర్ల అరుణ అన్నారు .స్థానికరైతు వేదిక లో ఏడు మండలాల వ్యవసాయ శాఖా అధికారులతో సమీక్ష సమా వేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ రైతు ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతులకు చేరే విధంగా అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు..వాతావరణ మార్పు లపై ముందస్తు చర్యలు సూచనలను రైతుల కు తెలియజేయాలన్నారు.విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు ,ఆత్మ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ప్యాకర్ పాషా ఇకలేరు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని పసర పోస్ట్ ఆఫీస్ లో ప్యాకర్ గా పనిచేస్తున్న, ఎండి సాధిక్ పాషా అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సాదికి పాషా గత 35 సంవత్సరాల పైబడి పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్నారు. పసర గ్రామంలో నివాసం ఉంటూ మండలంలోని ప్రతి ఒక్కరికి పాషా సుపరిచితులు. పాషా మరణ వార్త విని, అభిమానులు మిత్రులు ప్రజలు విస్మయం చెందారు. నిన్న మొన్నటి వరకు తమతో కలిపి పనిచేస్తూ, కళ్ళముందే కనిపించిన పాషా ఒక్కసారిగా చనిపోయారు అన్న వార్తను స్థానికులుజీర్ణించుకోలేకపోయారు. ప్రతి రంజాన్ పండుగకు తన సోదరులత కలిసి ఎంతోమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు. ఈ రంజాన్ పండుగకు పాష లేరన్న వాస్తవాన్ని నమ్మలేకపోతున్నామని ప్రజలు అశ్రునయనాలతో తెలిపారు. బుధవారం పసర గ్రామంలో పాష అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు.. సర్పంచిగా నెరవేర్చారు

**6వ వార్డులోని మస్జీద్ వద్ద సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ ఆవుల సునీతయాదయ్య మైనారిటీలకు ఇచ్చిన హామీని నెరవేర్చి అభినందనలు అందుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను సర్పంచిగా గెలిపిస్తే 6వ వార్డులోని మస్జీద్ వద్ద సీసీ రోడ్డు వేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సర్పంచిగా గెలిచిన ఆమె మంగళవారం మస్జీద్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టడమే మా ప్రధాన కర్తవ్యము అని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోనిక, వార్డు సభ్యురాలు ఆవుల సోని నాయకులు మత్స్యగిరి, నాగవాచారి, లింగస్వామి, లింగం, మైనారిటీ సోదరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎలికట్టె-వెంబావి బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఎలికట్టె నుండి వెంబావి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహా మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్యతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఎలికట్టె-వెంబావి రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండకింది అశోక్ రెడ్డి, కొండకింది వెంకటరెడ్డి, గోపగోని వెంకన్న, జహంగీర్, ఉయ్యాల వెంకటయ్య, కొండా సత్తయ్య, ఉయ్యాల క్రిష్టయ్య, కొండకింది ఇంద్రారెడ్డి, ఉయ్యాల నవీన్ పాల్గొన్నారు.

# బోయగుబ్బలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రోడ్ల శుభ్రత చర్యలు

రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగింపు



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్ల వెంట శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ రేగులగడ్డ స్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న ముళ్ల పొదలను మంగళవారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షిత రవాణా కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై పెరిగిన మొక్కలు ప్రమాదాలకు దారితీసే అవకాశముండటంతో ముందస్తు జాగ్రత్తగా తొలగించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైష్ణవి, అంతటి లింగస్వామి, కొండె ముత్యాలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇఫ్తార్ కిట్‌ల అందజేత

చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తున్న చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కైసర్ సబిహ, హిందీ ఉపాధ్యాయుడు ఎండీ వాహిద్‌కు మంగళవారం సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ కోసం ఖర్జూరాలు, పండ్లతో కూడిన ఇఫ్తార్ కిట్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర సహనం, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, నర్సయ్య, లీలావతి, వెంకన్న పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కట్టంగూర్,మార్చి 17, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, స్థానిక ఈదులూర్ బస్ స్టాప్ వద్ద ఆటో డ్రైవర్లకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఎమ్మెస్సార్ స్విమ్మింగ్ పూల్ యజమాని మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు, రోగులకు, ఆటో డ్రైవర్లకు, పేద ప్రజలకు సుమారు 240 మందికి భోజన వసతి కల్పించడం జరిగిం దని తెలిపారు. సమాజసేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, బసవోజు వినోద్ కుమార్, సభ్యులు గోషిక ఉమాపతి, ఆకుల సోమేశ్వర్, ఆకవరం బ్రహ్మాచారి, మన్నెం అంజయ్య, జెల్ల అశోక్, వైద్య సిబ్బంది ఉన్నారు

## అకాల ఈదురు గాలులతో మామిడి రైతులకు తీవ్ర నష్టం

భీమదేవరపల్లి: మార్చి 17 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి తీవ్ర ఈదురు గాలులతో మామిడి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. గొర్రె బాబు తండ్రి పోచయ్య సుమారుగా 217 మామిడి తోట లో మామిడికాయలు పూర్తిగా నేల రాయడంతో రైతు తీవ్ర మనోభవానికి గురై ఆవేదన గురవుతున్నాడు. రైతుకి సుమారుగా లక్ష 30 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు ను ప్రభుత్వం ఆదుకొని నాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

## త్రాగునీటి ముందస్తు ఎద్దడి చర్యలు..

నడికూడ,మార్చి 17(ప్రభత వార్త)

:వేసవికాలం దృష్టా ప్రజలకు నీటి సమస్య రాకుండా చర్యలు చేపడుతున్నామని నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ అన్నారు. గ్రామంలోని చేతి పంపులకు మరమ్మతు లు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేసవిలో నీటి ఎద్దడి దృష్ట్యా గ్రామంలో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే గ్రామం లోని మరమ్మత్తుకు నోచుకోని చేతిపంపులను బాగు చేయించినట్లు తెలి పారు. గ్రామంలోని ప్రజలకు తాగునీరు సరఫరా చేసే పైపుల నుండి నీరు లీకేజీ కాకుండా అరికట్టామని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## కొత్తకొండ గ్రామ అభివృద్ధికి మంత్రి పొన్నం హామీ

భీమదేవరపల్లి: మార్చి 17 (ప్రభాతవార్త)



మండలంలోని కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమారమేష్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా మంగళవారం రోజున కలిశారు. ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతిని మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్వీకరించి, కొత్తకొండ గ్రామ అభివృద్ధి పనుల కోసం సుమారుగా రూ.25 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సర్పంచ్, వార్డు సభ్యులను శాలువులతో సన్మానించారు.గ్రామాభివృద్ధి దిశగా మంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి యాదగిరి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పోస్ట్ ఆఫీస్ ప్యాకర్ పాషా ఇకలేరు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని పసర పోస్ట్ ఆఫీస్ లో ప్యాకర్ గా పనిచేస్తున్న, ఎండి సాధిక్ పాషా అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సాదికి పాషా గత 35 సంవత్సరాల పైబడి పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్నారు. పసర గ్రామంలో నివాసం ఉంటూ మండలంలోని ప్రతి ఒక్కరికి పాషా సుపరిచితులు. పాషా మరణ వార్త విని, అభిమానులు మిత్రులు ప్రజలు విస్మయం చెందారు. నిన్న మొన్నటి వరకు తమతో కలిపి పనిచేస్తూ, కళ్ళముందే కనిపించిన పాషా ఒక్కసారిగా చనిపోయారు అన్న వార్తను స్థానికులుజీర్ణించుకోలేకపోయారు. ప్రతి రంజాన్ పండుగకు తన సోదరులత కలిసి ఎంతోమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు. ఈ రంజాన్ పండుగకు పాష లేరన్న వాస్తవాన్ని నమ్మలేకపోతున్నామని ప్రజలు అశ్రునయనాలతో తెలిపారు. బుధవారం పసర గ్రామంలో పాష అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆ వ్యాపారి ఘరానా మోసగాడు

మార్చి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వ్యాపారి చేతిలో మోసపోయిన కుటుంబం చనిపోవటానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డి జి పి, వరంగల్ పోలీస్ కమిషనర్ లు అనుమతించాలని కోరుతూ ఈ మెయిల్ ద్వారా అర్జీపెట్టుకుని మంగళవారం హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కుటుంబ సభ్యులు దీక్ష చేశారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా కాజీపేట కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన చందా నవీన్ అనేవెక్తి కిరాణం షాపు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడుక్రమం తప్పకుండ లోన్ చెల్లించుకుంటూ పోతున్న క్రమంలో వరంగల్ కు చెందిన వ్యాపార సంబంధం కలిగిన ఓల్ సేల్ వ్యాపారి (లక్షినారాయణ అనాజ్) గుండా రఘురామ్ అయన భార్య శ్వేతలు దురుబుద్ధితో ఇళ్ళు కొట్టేసేందుకు పథకం రచించారు. నవీన్ తొ నిత్యం మాట్లాడుతూ అనవసరంగా లోన్ ఇంట్రెస్ట్ ఎక్కువ కడుతున్నావని ఆ ఇళ్ళు మా పేరుతో మార్టిగేజ్ చేపిస్తే కోటాక్ మహేంద్ర బ్యాంకు ద్వారా రెండు కోట్ల 20 లక్షల లోన్ ఇప్పిస్తామని నమ్మించారు. వారితో మరో వ్యాపారి నమశివాయ అనే వేక్తితో మాట్లాడించారు. అంతేకాదు ప్రోటీయం బ్యాంక్ లో నవీన్ చెల్లించాల్సిన డబ్బులను కూడ కోటేక్ బ్యాంక్ మేనేజర్ తొ మిలకత్ అయి నవీన్ చేత ముగ్గురు కలిసి కాత ఓపెన్ చేయించారు. నవీన్ కు చెందిన చెక్ బుక్కుల తొపాటు కొన్ని తెల్లటి స్టాంప్ పేపర్లపైన సంతకాలు చేయించుకుని రఘురామ్ తన వద్దే ఉంచుకున్నారు. అనంతరం రఘురామ్ నవీన్ ఖాతాలోకి 93 లక్షల 50 వెలరుపాయాలు ట్రాన్స్ పర్ చేయించాడు. అనంతరం తనవద్దవున్న రెండు చెక్కులద్వారా వాటిని ప్రోటీయం ఫైనాన్స్ లొ జామచేయించి మిగతా కొన్ని చెక్కులపై సంతకాలు పెట్టించుకుని రఘురామ్ తన వద్దెవుంచుకున్నారు. ప్రోటీయం ఫైనాన్స్ లొ అప్పు క్లియర్ అయిన తరువాత 2 కోట్ల 20 లక్షల లోన్ మంజూరి చేసేందుకు కోటాక్ మహేంద్ర బ్యాంక్ మేనేజర్ మధుల స్వరూప్ కి నవీన్ చేత లక్ష రూపాయలు మాముళ్లు ఇప్పించారు.తరువాత లోన్ మార్టిగేజ్ పేరుతో రఘురామ్, అయన భార్య శ్వేత లు కలిసి శ్వేత పేరుతో ఏకంగా కొనుగోలు చేసినట్టుగా రిజిస్ట్రేషన్ చేపించుకున్నారు. రిజిస్ట్రేషన్ ఖర్చంతా కూడ ఓంనమశివాయ అనే మరో వ్యాపారితో రఘూరామ్ పెట్టించారు కాని లోన్ ఇప్పించలేదు.ఎన్నిసార్లు రఘూరామ్ ఇంటి చుట్టుతిరిగిన స్పందంచకుండ కోటక్ బ్యాంక్ మేనేజర్ కలవమని ఆయనేమో గఘురామ్ ను కలవమని ఎవరికి వారు తప్పించుకునుంటూ కాలయాపన చేశారు. గట్టిగా నిలదీయటంతో నీకు దిక్కున్న చోట చెప్పుకోమంటూ మండిపడ్డారు దీంతో అనుమానం కలిగి విచారిస్తే ఇళ్ళు ఇంటి స్థలం రిఉద్దేశ పూర్వకంగా కావాలనే జిస్ట్రేషన్ చేపించుకుని నన్ను మోసం చేసారని వెళ్ళడయిందని తెలిపారు. అప్పుల్లో కురుకుపోయినా తమ కుటుంబం శ్వేత, రఘురామ్ బ్యాంక్ మేనేజర్ మధుల స్వరూప్ ఓం నమశివాయ ల మూలంగా రోడ్డున పడాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ కుటుంబం ఆత్మ హత్యలు చేసుకోవటం తప్ప మరో మార్గం కనిపించకపోవటంతో పైన పేర్కొన్న అధికారులకు తమ చావులకు అనుమతించాలని లేదా ఉద్దేశ పూర్వకంగా మోసం చేసిన శ్వేత, రఘురామ్, ఓంనమశివాయ, స్వరూప్ లను అరెస్ట్ చేసి మమ్మల్ని కాపడాలని ప్రాధేయపడుతూ నీరసనకు దిగడం జరిగింది.కాజీపేట పోలీసులకు సంబంధమేంటి?తాము హన్మకొండ అంబేద్కర్ విగ్రహంవద్ద న్యాయకోసం దీక్ష చేస్తుంటే ఈ విషయంలో సంబంధంలేని కాజీపేట పోలీస్ లు తమను దీక్షనుండి కాజీపేట పోలీస్ స్టేషనకు తరలించారని చెప్పారు. ఆ తరువాత రఘురామ్ సమక్షములో స్టేషన్లో డోర్లు మూసివేసి రకరకాల ప్రశ్నలతో మమ్మల్ని మానసికంగా వేదించారాని నవీన్ కుటుంబ సభ్యులు తెలిపారు. రఘురామ్ చెప్పినట్లు నడుచుకోవాలని హుకుం జారిచేశారు. వాస్తవంగా దీక్ష స్థలమంతా సుబేదారి పోలిస్టేషన్ పరిధిలోకి వస్తుంది. మరి కాజీపేట పోలిస్ కు ఎమోసరమొ వారికే తెలియాలి దీన్నిబట్టి రఘురామ్ పోలీస్ లను ఏవిదంగా ఇంప్లెన్స్ చేస్తున్నారో ఉన్నతధికారులు గమనించాలన్నారు. ఆర్థిక బలం, అంగబలం కలిగిన రఘురామ్ నుండి తమ కుటుంబాన్ని కాపాడాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా మారిన సర్పంచ్

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత మొద్దుల గూడెం అంగన్వాడీ కేంద్రం లో టీచర్ గా మారారు. వివరాల్లోకి వెళితే మంగళ వారం సర్పంచ్ భూక్య సుమలత ముద్దుల గూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న విధానం పిల్లలకు పోషకాహారం హాజరవుతున్న విద్యార్థులు సంఖ్య హాజరు వంట చేస్తున్న విధానాన్ని ఆయాను టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో ముచ్చటించి అంగన్వాడి విద్యార్థులకు ఓనమాలను బోధించారు అదేవిధంగా అంగనవాడి ఆయాకు అంగన్వాడి టీచర్ కు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు ప్రభుత్వం అందించే పోషకాహారంతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు బాలింతలకు కౌమార బాలికలకు చేరాలని అన్నారు. విద్యార్థుల ప్రగతి బాగుందని టీచర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తుడుసు కుమార్ ,తండా రవి , కొండయ్య, రతన్ , లక్ష్మీనారాయణ ,దార్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## క్షేమంగా వెళ్లాలి. .. క్షేమంగా రావాలి

### ఎర్రయ్య సెకండ్ ఎస్.ఐ.పసర పోలీస్ స్టేషన్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యువత మరియు విద్యార్థులు మత్తు పానీయాలకు బానిస కావొద్దు మనము ఇంటి నుంచి ప్రయాణించింది మొదలు ఇంటికి చేరేవరకు క్షేమంగా వెళ్లి క్షేమంగా రావాలని, పసర పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ ఐ ఎర్రయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఎరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సంత సందర్భంగా వచ్చిన ప్రజానీకానికి ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలను హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. డ్రైవింగ్ చిన్న పల్లలను ప్రోత్స హించవద్దని, ప్రమాదాలు జరిగితే ఇరువురు నష్టపోతారని, పలు ఉదాహరణలతో ప్రజలకు వివరించారు. ఈ విధంగా మన కుటుంబంలోని యువత గాని విద్యార్థులు కానీ మద్యం మత్తు పానీయాల బారిన పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వీలైనంతవరకు పోలీసు శాఖ ఆధ్వర్యం లో అవగాహన కల్పిస్తున్నామని, విస్తరించకుండా శక్తి వంచన లేకుండా అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామని, లో భాగంగా మీరు కూడా భాగ స్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కాంతారావు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీపతి, కానిస్టేబుల్ శ్రీను, పాల్గొన్నారు.

## బోయగుబ్బలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రోడ్ల శుభ్రత చర్యలు

### రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగింపు

**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్ల వెంట శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ రేగులగడ్డ స్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న ముళ్ల పొదలను మంగళవారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షిత రవాణా కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై పెరిగిన మొక్కలు ప్రమాదాలకు దారితీసే అవకాశముండటంతో ముందస్తు జాగ్రత్తగా తొలగించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైష్ణవి, అంతటి లింగస్వామి, కొండె ముత్యాలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఇఫ్తార్ కిట్‌ల అందజేత

చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తున్న చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కైసర్ సబిహా, హిందీ ఉపాధ్యాయుడు ఎండీ వాహిద్‌కు మంగళవారం సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ కోసం ఖర్జూరాలు, పండ్లతో కూడిన ఇఫ్తార్ కిట్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర సహనం, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, నర్సయ్య, లీలావతి, వెంకన్న పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కట్టంగూర్,మార్చి 17, ప్రభాతవార్త,

కట్టంగూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, స్థానిక ఈదులూర్ బస్ స్టాప్ వద్ద ఆటో డ్రైవర్లకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఎమ్మెస్సార్ స్విమ్మింగ్ పూల్ యజమాని మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు, రోగులకు, ఆటో డ్రైవర్లకు, పేద ప్రజలకు సుమారు 240 మందికి భోజన వసతి కల్పించడం జరిగిం దని తెలిపారు. సమాజసేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరం పనిచేస్తుందని తవైద్య సిబ్బంది ఉన్నారు